విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 11, జనవరి 2026




8లో

## ఆపదలో పేదలకు కొండంత అండ 'సీఎంఆర్ఎఫ్

**లబ్ధిదారులకు రూ.13.30 లక్షల చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న**



### విశాఖ అందమైన నగరమే కాదు..

## అభివృద్ధిలో దూసుకుపోతున్న 'మహా' నగరం

**ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రగతి పథంలో భారత్ -'జాతీయ భారతీయ లైట్ హౌస్ ఫెస్టివల్ 2026' ముగింపు కార్యక్రమంలో కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్**



**విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త**

విశాఖ ఒక అందమైన నగరం మాత్రమే కాదని, అభివృద్ధి చెందుతున్న నగరమని కేంద్ర పోర్ట్స్, షిప్పింగ్, శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ కొనియాడారు. రెండో రోజు అయిన శనివారం ఎంజీఎం పార్కులో జరిగిన 'జాతీయ భారతీయ లైట్ హౌస్ ఫెస్టివల్ 2026' ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం ప్రతి రంగంలోనూ వేగంగా దూసుకుపోతోందని, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో మనం అద్భుతమైన ప్రగతిని సాధిస్తున్నామని వివరించారు. గత పదేళ్లలో మన దేశం అన్ని రంగాలలో గొప్ప విజయాలను సాధించిందని, ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. ఇది మనందరికీ ఎంతో గర్వకారణమన్నారు. విశాఖ నగరం మన దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇక్కడి ఓడరేవు, మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. 'సాగరమాల' ప్రాజెక్ట్ ద్వారా మన తీర ప్రాంతాలను పారిశ్రామికంగా మరియు పర్యాటక పరంగా బలోపేతం చేస్తున్నామన్నారు. ఈ లైట్‌హౌస్ ఫెస్టివల్ మన సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధికి, పర్యాటక రంగానికి ఎంతో దోహదపడుతుందన్నారు. విశాఖపట్నం పోర్టు, ఇక్కడి అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో ఈ నగరం మరిన్ని విజయాలను అందుకుంటుందని తాను ఆశిస్తున్నానని పేర్కొన్నారు. లైట్‌హౌస్ ఫెస్టివల్ కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, ఇది మన ఘనమైన సముద్రయాన చరిత్రను, భవిష్యత్తు లక్ష్యాలను ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత అద్భుతంగా నిర్వహించిన అధికారుల కు, సహకరించిన విశాఖ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా8వ పేజీలో

### ప్రపంచంలోని టాప్ 100 పోర్టుల్లో

# విశాఖ పోర్టుకు స్థానం



10లో

**దేశంలో ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పోర్టుల్లో ఒకటి -కేంద్ర పోర్టులు, నౌకాశ్రయాలు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ -4 ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన**

## ఐర్లాండ్, డబ్లిన్‌కి చేరుకున్న ఎమ్మెల్యే సుందరపు

**విశాఖపట్నం, యలమంచిలిలో పెట్టుబడులు పెట్టాలంటూ అభ్యర్థన**





10లో

## ఉపాధి హామీ పథకం' పేరు మార్చడం సరికాదు

**కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆగ్రహం -చంద్రబాబే అత్యధిక ధనిక సీఎం**



10లో

## 'గ్రేటర్ గాజువాక జోన్ ఏసీపీపై దర్యాప్తు

**జీవీఎంసీ కమిషనర్, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్లకు ప్రభుత్వ ఆదేశం**

**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

గాజువాక అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) కె.వెంకట్రావు అవినీతి అక్రమాలపై దర్యాప్తు జరపాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ విజిలెన్స్ విభాగం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను ఆదేశించింది. ఈ నెల 8న మెమో నెం.3098470/విఐజి-1/2026లో జీవీఎంసీ కమిషనర్‌తో పాటు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌ను ఆదేశించింది. కోట్ల రూపాయల జీవీఎంసీ ఆదాయంకి గండి కొట్టి, అవినీతికి పాల్పడి, రాజకీయ నాయకుల అవినీతికి కేరాఫ్ గా మారిన టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్రావుపై విచారణను రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరం చేసింది. స్థానిక 8వ పేజీలో



# గాజువాకలో "డీజే" మోత

**ప్రజల చెవులపై దాడి...? -కర్ణబేరీలకు...కన్నాలు....! -అధికారుల మొద్దు నిద్ర...!**

**గాజువాక,జనవరి 10,ప్రభాతవార్త :**

నగరానికి సమానంగా శరవేగంతో అభివృద్ధి చెందుతున్న గాజువాక సమస్యలు వలయంలో కొట్టుమిట్టాడుతుంది. ఒక ప్రక్క వాయు కాలుష్యం...మరోప్రక్క శబ్దకాలుష్యం వెరసి గాజువాక ప్రజలనుఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తప్పనిరాక...పోకలు, సిద్ధపడితే కర్ణ బేరిలకు కన్నాలు. డీజే సౌండ్స్ తో పెద్దలకు బి,పి...గుండె ప్రమాదాలు,పిల్లలకు వినికిడి సమస్యలు. ప్రజల చెవులపై పబ్లిక్ గా దాడి జరుగుతున్నా అటు ట్రాఫిక్ అధికారులుగాని, ఇటు కాలుష్యం నియంత్రణ అధికారులు గాని నియంత్రించకపోవడం పై ప్రజలు అనారోగ్యంతో పాటు ప్రమాదాలకు లోనవుతున్నారు. కొత్త గాజువాక నుంచి పాత గాజువాక వరకు ఉన్న ప్రధాన రహదారి ఇరువైపుల నేడు శబ్ద కాలుష్యానికి కేంద్రంగా మారింది. రహదారి ఇరువైపులా ఉన్న వస్త్ర వ్యాపారులు లాభాల మత్తులో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అనుమతుల్లేని, నియంత్రణలేని డీజే సౌండ్స్‌తో చెవులకు చిల్లులు పడే స్థాయిలో శబ్ద కాలుష్యం సృష్టిస్తున్నారు.

**డీజే మోతతో కర్ణభేరీలకు కన్నాలు...**

పగలు 55,సాయంత్రం 45 డిసిబుల్స్ కి మించి శబ్దం ఉండకూడదు అనే నిబంధనలు 8వ పేజీలో



## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు

**విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:**

యావత్ భారతదేశం వివిధపేర్లతో ఎంతో ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి సంబరాలు నగరంలోని శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో శనివారం కనుల పండుగగా జరిగాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ఆవరణ అంతా రంగురంగుల రంగ వల్లులతో మెరిసి పోయింది. తమను వణికిస్తున్న చలిని తరిమికొట్టారా అన్నట్లు నిలువెత్తు భోగి మంటలు వేసారు. పెద్దల ఆశీర్వచనాలతో చిన్నారులకు పోసిన భోగి పళ్ళు, గొబ్బెమ్మల చుట్టు తిరుగుతూ కన్నెపడుచులు చేసిన నృత్యాలు, హరిదాసుల కీర్తనలు, కొమ్ముదాసరుల దీవెనలు, ఆకాశంలో ఎగిరే గాలిపటాల రెపరెపలు, డూడూ 8వ పేజీలో



## అవంతి కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

**విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:**

తగరపువలస, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం సంక్రాంతి సంబరాలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగు వారి సాంప్రదాయాలను తెలియజేయాలన్న ఉద్దేశంతో కళాశాలలో ప్రతీ ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని అవంతి కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులలో నాగరికత, సాంప్రదాయ విలువలు పెంపొందుతాయని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి, రచయిత, బహుముఖ ప్రజ్ఞాశాలి బులుసు వెంకటేశ్వర్లు 8వ పేజీలో



## అవంతి కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

7వ పేజీ తరువాయి ..

ముఖ్య అతిథిగా వచ్చి సంక్రాంతి పండుగ విశేషాలను, వాటి యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియచేశారు. ప్రత్యేక అతిథిగా పల్సర్ బైక్ రమణ గారు వచ్చి తనయొక్క హుషారైన గీతాలను ఆలపించి విద్యార్థులను ఉత్రుతలూగించారు అనంతరం భోగి మంటలు వెలిగించి అందరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. విద్యార్థులు రంగు, రంగుల రంగవల్లికలతో సంక్రాంతి ముగ్గులును వేసి అలరించారు. హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల అలంకరణలు, డూడూ బసవన్న ఆట పాటలు, నృత్యాలు, గొబ్బెమ్మలు, తెలుగువారి పిండి వంటలు, గాలి పటాలు ఎగురవేస్తూ విద్యార్థులు కేరింతలాడారు, కరతాళ ధ్వనులతో పాటు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల ప్రాంగాణం శోభయామానంగా మారింది. మెహంది, సంక్రాంతి పండుగ విధానము తెలిపే పోస్టర్లు, గ్రామీణ వాతావరణము, జీవన విధానమును తెలియజేసే విధంగా గృహసముదాయాలతో శోభాయమానంగా అలంకరించారు. కోలాటము, దాండియా ఆటలు ఆడి విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు వేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షనీయంగా నిలిచారు. సంక్రాతి పండగ సందర్భముగా విద్యార్థిని, విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులను ప్రధానం చేసారు. ఈ కార్యక్రమములో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, డైరెక్టర్లు డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పూర్ణ నాగశ్రీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, పాలిటెక్నిక్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి. జగదీశ్వరరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో పేదలకు కొండంత అండ 'సీఎంఆర్ఎఫ్

నర్సీపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీ ఎం ఆర్ ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నంలోని తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా రూ. 13,30,218 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవయే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ఆపద సమయంలో నిరుపేదలకు అండగా నిలవడమే తమ బాధ్యతని స్పష్టం చేశారు. అనారోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేదలకు ఈ నిధి ఒక వరంలా మారిందని ఆయన కొనియాడారు. నేడు చెక్కులు అందుకున్న వారిలో నాతవరం మండలానికి చెందిన 9 మంది, నర్సీపట్నం టౌన్‌కు చెందిన 5 మంది, మాకవరపాలెం మండలానికి చెందిన 5 మంది, నర్సీపట్నం మండలానికి చెందిన ముగ్గురు, అలాగే గొలుగొండ మండలానికి చెందిన ఇద్దరు బాధితులు ఉన్నారని ఆయన వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, గత 19 నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 136 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు రూ. 1 కోటి 24 లక్షల 60 వేల భారీ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు స్పీకర్ వెల్లడించారు. కేవలం నర్సీపట్నమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి అత్యంత పారదర్శకంగా ఈ సాయాన్ని అందిస్తున్నారని, ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని స్పీకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, టీడీపీ మండల అధ్యక్షులు ఆర్.వై. పాత్రుడు, అడిగర్ల నాని బాబు, పలువురు మండల నాయకులు మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని టాప్ 100 పోర్టుల్లో

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖపట్నం పోర్టు దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరుస్తున్న పోర్టులలో ఒకటిగా, ప్రపంచంలోని టాప్ 100 పోర్టులలో స్థానం దక్కించుకుందని కేంద్ర పోర్టులు, నౌకాశ్రయాలు, జలరవాణా శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. శనివారం సాలిగ్రాంపురం లోని సాగరమాల కన్వెన్షన్‌లో విశాఖపట్నం పోర్ట్ అథరిటీకి సంబంధించిన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. భద్రత, మౌలిక సదుపాయాలు, పరిపాలన మరియు నివాస సౌకర్యాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా విశాఖపట్నం పోర్ట్ అథరిటీ ఈ నాలుగు ప్రధాన ప్రాజెక్టులను అమలు చేస్తోంది. ఇందులో ?52.23 కోట్ల వ్యయంతో ఎల్పీజీ బెర్త్ లో అగ్నిమాపక సదుపాయాల అభివృద్ధి, ?35.87 కోట్లతో ఓఆర్ఎస్ డ్రైడాక్ ఆధునికీకరణ (నౌకల మరమ్మత్తులు, ఆదాయ సృష్టి కోసం), గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో ?97.70 కోట్ల వ్యయంతో జీ౦9 అంతస్తుల డా. బి.ఆర్. అంబేద్కర్ పరిపాలనా భవనం నిర్మాణం, అలాగే ?44.20 కోట్లతో హార్బర్ పార్క్‌లో నివాస అపార్ట్మెంట్ల నిర్మాణం ఉన్నాయి. ఈ సందర్భంగా మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ,పోర్ట్ అభివృద్ధికి మద్దతు అందిస్తున్న విశాఖ ప్రజలను అభినందించారు. రాబోయే సంవత్సరాల్లో విశాఖపట్నం పోర్ట్ 100 మిలియన్ మెట్రిక్ టన్నుల (ఎం ఎం టీ) కార్గో నిర్వహణను అధిగమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధాని దృష్టికి అనుగుణంగా సముద్రరంగ అభివృద్ధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, విశాఖ నగర అభివృద్ధిలో విశాఖపట్నం పోర్ట్ ఎప్పటికీ కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో కూడా అదే కొనసాగుతుందని అన్నారు. పోర్ట్ అథరిటీ చేపడుతున్న ప్రాజెక్టులు నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజల ప్రయోజనార్థం అమలు చేస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పోర్ట్ అథరిటీ చైర్పర్సన్ డా. ఎం. అంగముత్తు, కార్యక్రమానికి విచ్చేసిన అతిథుల పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పోర్ట్ అధికారులు, ఉద్యోగుల పని, నివాస పరిస్థితులు మెరుగుపడేలా ఆధునిక పరిపాలనా కార్యాలయ భవనం, నివాస సముదాయం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, విశాఖపట్నం అందమైన నగరమని, రాబోయే కాలంలో ప్రధాన నగరంగా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నగరం చుట్టుపక్కల వేగంగా పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయని ఆయన వివరించారు. ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు.. సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న విశాఖపట్నం పోర్ట్ అథరిటీ యాజమాన్యాన్ని అభినందించారు. సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా పేదలకి అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ, ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. కేంద్ర షిప్పింగ్ శాఖ కార్యదర్శి మాట్లాడుతూ, పోర్టుల రంగానికి సంబంధించిన లక్ష్యాలు మారిటైమ్ ఇండియా విజన్ మరియు అమృత్ కాల్ విజన్ అనే రెండు ముఖ్య పత్రాలలో స్పష్టంగా పొందుపరచబడ్డాయని తెలిపారు. మంత్రిత్వ శాఖ నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట కాలవ్యవధిలో సాధించాలని పేర్కొన్నారు. కార్గో పరిమాణం పెంపుతో పాటు భద్రత కూడా అత్యంత ముఖ్యమని, ఇందుకోసం పీపీపీ, బీఓటీ ఆపరేటర్లు సహా అన్ని స్టేక్‌హోల్డర్లతో సమన్వయం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి, విశాఖపట్నం పోర్ట్ అథరిటీ నిధులతో శిక్షణ పొందిన సిఇఎంఎస్ విద్యార్థులకు కోర్సు పూర్తి ధ్రువపత్రాలు, ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, సిఇఎంఎస్, ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ విద్యార్థులు కూడా హాజరయ్యారు.

## ఉపాధి హామీ పథకం' పేరు మార్చడం సరికాదు

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:

దేశంలో అన్ని రాష్ట్రాల సీఎంల కంటే అధిక ధనిక సీఎం జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారని, ఆ ఆస్తులన్నీ ఆయనకు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రకటించాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ డిమాండ్ చేశారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఈ రాష్ట్ర ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని దుయ్య బట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని సూచించారు. అయితే ఆ పథకానికి 'జీరాంజీ' కింద పేరు మార్చి 60శాతమే కేంద్రం భరిస్తుందని, 40శాతం రాష్ట్రాలు భరించాలని.. రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపడమంటే ఆ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసమేనని చింతా మోహన్ ఆరోపించారు. జగన్, చంద్రబాబు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాల్ని ప్రశ్నించలేక పోయా రన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలోని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో పీసీసీ మాజీ అధ్యక్షులు సూర్యారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు అబీద తదితరులు పాల్గొన్నారు.

## ఐర్లాండ్, డబ్లిన్‌కి చేరుకున్న ఎమ్మెల్యే సుందరపు

యలమంచిలి, జనవరి 10, ప్రభాతవార్త:

అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శుక్రవారం ఐర్లాండ్, డబ్లిన్ కి చేరుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ జనసైనికులు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు ఎమ్మెల్యే విజయ్ కుమార్ కి సాదర స్వాగతం పలికారు. మొదటిసారి పార్టీ అధికారంలోకి రావడం తో పాటుగా పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అవ్వడంతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కి శాలువ కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీ అభివృద్ధి చెందడంతో పాటుగా పవన్ కళ్యాణ్ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో విధమైన సంస్కరణలు తీసుకొచ్చి పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ.. ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టి ఇండస్ట్రీస్, సాఫ్ట్వేర్ సంస్థలు ఏర్పాటు చేయాలని ఏ దేశం వెళ్లినా సీఎం కోరుతున్నారని ఆయన వివరించారు. విశాఖపట్నం, ఎలమంచిలి పరిధిలో ఎటువంటి సంస్థను ఏర్పాటు చేయాలనుకున్నా, అన్ని విధాల త్వరితగతిన పర్మిషన్లన్నీ వచ్చి భూమి ఏర్పాటు చేసే దిశగా తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు వారికి హామీ ఇచ్చారు. అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజయకుమార్ వారిని అభ్యర్థించారు. ఎమ్మెల్యే సుందరపు అక్కడ స్వాగతం పలికిన వారిలో చేతన్ కొల్కర్, నాయుడు, కార్తీక్, అన్వేష్, వెంకట్ సాయి, సాయి తేజ, వీరమహిళా సుకన్య ఉన్నారు.

## 'గ్రేటర్ గాజువాక జోన్ ఏసీపీపై దర్యాప్తు

7వ పేజీ తరువాయి ..

రాజకీయ నేతలు కాసులు ఒప్పందం కుదుర్చుకున్న అపార్ట్మెంట్స్, బిల్డింగ్స్ కి వత్తాసు పలికిన ఏసీపీ వెంకట్రావుపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలకి పూనుకుంది. గాజువాక జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రభుత్వంకి చెల్లించవలసిన కోట్ల రూపాయలను రాజకీయ నాయకుల ఆదేశాలతో ఏసీపీ వెంకట్రావు పక్కదోవ పట్టించారని అనేక ఆరోపణలున్నాయి.

## గాజువాకలో "డీజే" మోత

7వ పేజీ తరువాయి ..

ఉన్నా..పట్టించుకోని వస్త్ర వ్యాపారులు ఇష్టమొచ్చినట్లు మోతాదు మించి డీజే సౌండ్స్ పెట్టడంతో చెవులకు చిల్లులు పడడం ఖాయమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక వాహనదారుల బాధలు వర్ణాణితం. వెనుక నుంచి వచ్చే వాహనాల హార్న్ శబ్దం వినిపించక ముందు వాహనాలు ఒక్కసారిగా బ్రేకులు వేస్తే ప్రమాదం తప్పదన్న భయంకర పరిస్థితి నెలకొంటుందని వాహన దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగితే వేల సంఖ్యలో ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని,దీనికి బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నకు సమాధానం చెప్పేవారు లేరని స్థానికులు వాపోతున్నారు. అధిక డిసిబుల్స్ వల్ల వృద్ధులు గుండె చప్పుడు పెరిగి ప్రాణాపాయ స్థితికి చేరుతున్నారు. చిన్నారులు శాశ్వత చెవుడు సమస్యల బారిన పడే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తున్నా అధికార యంత్రాంగం కళ్లుమూసుకుని కూర్చుందని స్థానికులు మండి పడుతున్నారు. ఒక వైపు వాయు కాలుష్యరౌ మరోవైపు శబ్ద కాలుష్యంతో నలిగిపోతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అంబులెన్సు వచ్చిన దారి లేని పరిస్థితి...ప్రతీ పండక్కి ఇదే తంతు.....

ప్రతి సంక్రాంతి, క్రిస్మస్, ఉగాది, దసరా పండుగలతో పాటు ప్రతి ఆదివారం ఇదే దారుణం. డీజే సౌండ్స్‌తో రహదారి వెంట గుమిగూడే జనంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభిస్తుంది. అంబులెన్స్ వచ్చినా దారిలేని పరిస్థితి. ఇది ప్రజారోగ్యంపై జరుగుతున్న బహిరంగ దాడే అని స్థానికులు మండి పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు, శబ్ద..కాలుష్య నియంత్రణ అధికారులు మౌన ప్రేక్షకులుగా మారడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డీజేలకు అనుమతులున్నాయా? డిసిబుల్స్ ఎవరు కొలుస్తున్నారు? నిబంధనలు కాగితాలకేనా? ప్రజల ప్రాణాల విలువ ఇంతేనా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డీజే మోతపై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే ఇది రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య విపత్తులుగా మారడం ఖాయం. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి అక్రమ డీజే సౌండ్స్‌ను పూర్తిగా నిషేధించాలి. లేదంటే గాజువాకలో జరిగే ప్రతి ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమవుతుందని,దానికి మూల్యం చెల్లించుకోక తప్పదని గాజువాక ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో అంబరాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు





7వ పేజీ తరువాయి ..

బసవన్నల ప్రదర్శనలు ఒక ఎత్తు అయితే మన రాష్ట్రంలోనే కాదు మన చుట్టూ ఉండే వివిధ రాష్ట్రాలలో అనగా అస్సాం తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలలో కూడా ఈ సంక్రాంతి పండుగను వారు ఏ విధంగా జరుపుకుంటారో వారి వేషధారణ ఎలా ఉంటుందో వివరిస్తూ, బుర్రకథను ప్రదర్శించారు. గోదాదేవి కళ్యాణం నృత్య రూపకం, బొమ్మల కొలువు ఇంకొక ఎత్తు. దివి నుండి దేవతలు దిగివచ్చి ఈ కార్యక్రమాన్ని వీక్షిస్తున్నారా అన్నట్లు పాఠశాల ఆవరణ అంతా కళకళలాడింది. అంతేగాక ఆంధ్రాప్రత్యేక పిండి వంటల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు గాలిపటాలు తయారుచేసి ప్రదర్శించారు. విద్యార్థులకు, వారి తల్లులకు రంగోలి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో పాఠశాల ఆవరణ కళకళలాడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసు ప్రకాష్ పాల్గొని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తదితరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## విశాఖ అందమైన నగరమే కాదు..

7వ పేజీ తరువాయి ..

కేంద్ర మంత్రి 'తెలుగు చాలా తీయని భాష, అందమైన భాష, తెలుగు వినడం నాకు చాలా ఇష్టం. ఇద్దరు తెలుగు వారు ఒకరితో ఒకరు మాట్లాడుకుంటున్నప్పుడు, ఆ భాషలోని మాధుర్యం వల్ల నేను ఎప్పుడూ చాలా శ్రద్ధగా వింటాను. మీ గురించి నాకు గర్వంగా ఉంది' అని వివరించారు. కేంద్ర పర్యాటక, పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి మాట్లాడుతూ, తన సినిమా కెరీర్‌కు సహకరించిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక ప్రజలకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుతుడ్ని అని పేర్కొన్నారు. మలయాళంలో నిర్మించిన కొన్ని సినిమాలు అక్కడ విజయం సాధించకపోయినా, తెలుగు, ఇతర దక్షిణాది రాష్ట్రాల్లో ఘనవిజయం సాధించడం విశేషమన్నారు. లైట్‌హౌస్‌లు కేవలం దిశానిర్దేశం చేసే కట్టడాలు మాత్రమే కావు అని, అవి సముద్ర ప్రయాణికులను సురక్షితంగా ఇంటికి చేర్చే 'తల్లి దీపాలు' వంటివన్నారు. తనకు ఎంతో ఇష్టమైన లైట్‌హౌస్‌లలో కేరళలోని 'ఆలప్పుజ లైట్‌హౌస్ ఒకటి అని, 1862లో నిర్మించబడిందని, దీని నిర్మాణం చదరంగంలోని 'రాణి' ముక్కను పోలి ఉంటుందన్నారు. ఇది కేరళ సముద్రయాన చరిత్రకు నిదర్శనమన్నారు. అనువిళింజం నుంచి కన్నూర్ వరకు కేరళ తీరంలో ఉన్న ప్రతి లైట్‌హౌస్ ఒక ప్రత్యేకమైన కథను చెబుతుందని, స్థానిక ప్రజల జీవనోపాధికి తోడ్పడుతుందన్నారు. భారతదేశం అంతటా ఇటువంటి కథలు ఎన్నో వున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా తూర్పు తీరాల నుంచి గుజరాత్, మహారాష్ట్ర పశ్చిమ తీరాల వరకు, అలాగే లక్షద్వీప్ దీవుల నుంచి అండమాన్ నికోబార్ దీవుల వరకు ఇవి విస్తరించి ఉన్నా యన్నారు. వీటిలో 'మినికోయ్ లైట్‌హౌస్' భారతదేశ సముద్రయాన చరిత్రలో అత్యంత విశిష్టమైనదని వివరించారు. 1885లో ప్రారంభించబడిన 'మినికోయ్ లైట్‌హౌస్' మన దేశంలోని పురాతన లైట్‌హౌస్‌లలో ఒకటి మాత్రమే కాదని, మన సార్వభౌమాధికారానికి, మార్పునకు ఒక శక్తివంతమైన చిహ్నమన్నారు. మినికోయ్ దీవులు భారతదేశంలో విలీనమైనప్పుడు దానిపై భారత త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం ఒక చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఇది స్వతంత్ర భారత పర్యవేక్షణలో ఒక వ్యూహాత్మక ఆస్తిగా మారిందని వివరించారు. లైట్ హౌస్‌లు కేవలం రాళ్లు, ఉక్కుతో కట్టిన కట్టడాలు కావు, అవి మన చరిత్రకు, అస్తిత్వానికి, జాతీయతకు గుర్తులు అని వివరించారు. ఈ కోణంలో లైట్‌హౌస్‌లు 'నమ్మకానికి' చిహ్నాలు అన్నారు. సముద్ర ప్రయాణికులకు సురక్షిత మార్గాన్ని చూపే నమ్మకం, సముద్రంపై ఆధారపడి జీవించే తీర ప్రాంత ప్రజల నమ్మకం, మన వారసత్వాన్ని కొనసాగించే పౌరుల నమ్మకమన్నారు. విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణు కుమార్ రాజు విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి విజయ్‌కుమార్, అదనపు కార్యదర్శి ముఖేష్ మంగళ్, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ, ముంబై పోర్ట్ అథారిటీ చైర్మన్ డా.ఎం.అంగముత్తు లైట్‌హౌస్, లైట్‌షిప్స్ డైరెక్టర్ జనరల్ మురుగానందం, విశాఖపట్నం పోర్ట్ అథరిటీ డిప్యూటీ చైర్‌పర్సన్ రోష్ని కొరాటి, డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ కెప్టెన్ దివాకర్

## బీజేపీ మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలుగా బగాది శ్యామల

విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా విశాఖ జిల్లా అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలుగా మాధవధారకు చెందిన బగాది శ్యామలను నియమిస్తూ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాదెళ్ల జ్యోతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు నాదెళ్ల జ్యోతి చేతులు మీదుగా నియామక పత్రం అందించారు.గత కొన్నాళ్లుగా బీజేపీలో చురుగ్గా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి,ప్రజల సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న శ్యామలకు జిల్లా ఉపాధ్యక్షురాలుగా అవకాశం కల్పించారు. పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాడాలని పరశురామ రాజు పిలుపునిచ్చారు. అధిష్ఠానం,స్థానిక బీజేపీ నేతలు తనపై పెట్టిన నమ్మకానికి తగినట్టుగా పార్టీకి సేవలందిస్తానని శ్యామల పేర్కొన్నారు.ఈ సందర్భంగా శ్యామలకు పలువురు అభినందించారు.

## బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

### చొప్పర్లను ఆకట్టుకున్న కర్ర సాము -ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ టీంను అభినందించిన పోలీస్ కమిషనర్



విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త

బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సెంట్రల్ పార్క్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలీస్ కమిషనర్ సంకభ్రత బాచి పాల్గొని ముందుగా ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహించి అనంతరం భోగి మంటను వెలిగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కర్ర సాము, కత్తి సాము నిర్వహించారు. చిన్న పిల్లలు చేసిన కర్ర సాము చూపర్లను ఆకట్టుకుంది. అక్కడ ఉన్న ప్రేక్షకులు అలనాటి అలలు నిర్వహిస్తున్న బి. ఏ లక్ష్మణ్ దేవ్ కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సంకభ్రత బాచి మాట్లాడుతూ ఎంతోమందిని విద్యార్థులకు ఈ కళ నేర్పిన బి. ఏ లక్ష్మణ్ దేవ్ ను అభినందించారు. తాను ఎన్నో కర్ర సాము విద్యలు చూశానని కానీ ఇక్కడ చూసిన ఈ కర్ర సాము తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ప్రతి ఒక్క బాలికలు తమకు ఆత్మరక్షణ కోసం ఇటువంటి విద్య నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తాను పోలీస్ డిపార్ట్మెంట్లో కూడా అందరికీ చెప్తానని వారికి కూడా ఇటువంటి విద్యను నేర్పించవలసిందిగా సూచించారు. నేటి విద్యార్థులు సమయం ఉన్నప్పుడు సెల్ ఫోన్లు చూసుకుంటున్నారని ఇక్కడ చిన్నపిల్లలు చేసిన కలలను చూస్తే తనకు ఎంతో ఆనందం కలిగిందని వారిని అభినందించారు. బి. ఏ లక్ష్మణ్ దేవ్ మాట్లాడుతూ తాను గత ఎన్నో సంవత్సరాలుగా సెంట్రల్ పార్కులో అనేకమంది విద్యార్థులకు ఈ విద్య నేర్పిస్తున్నానని తనకు ఈ విద్య నేర్పించేందుకు అవకాశం కల్పించిన వివిఎంఆర్డీఏకి ముందుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంతోమంది విద్యార్థులకు కర్ర సాము కత్తి సాము నేర్పించాలని తనకు ఎంతో తృప్తిగా ఉందని తెలిపారు. అంతరించిపోతున్న ఇటువంటి కల ఈనాడు తిరిగి విద్యార్థులకు నేర్పిస్తున్న తల్లిదండ్రులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నయ్య పులి పేరేంటి ఎమ్మెన్నార్ ఎన్ నాగేశ్వరరావు (ఎన్ఎన్ఆర్), ఆదారి కిషోర్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్



విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త

నగరంలో ఉన్న శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దర్శనానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌కి శనివారం దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, దేవాలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మవారి మహిమ, భక్తులు యొక్క నమ్మకం తో పాటు దేవాలయం యొక్క విశిష్టతను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, కేంద్ర మంత్రి సర్బానంద స్వామి కి వివరించారు. అనంతరం అమ్మవారి ప్రతిమను, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, ఇతర ప్రముఖులు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారీ అంచనాలతో జీవీఎంసీ బడ్జెట్ రెడీ

విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త




మహావిశాఖ నగరపాలక సంస్థ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సిద్ధం చేశారు. గతానికి బిన్నంగా వాస్తవ ఆదాయంతో ఈ బడ్జెట్ను రూపకల్పన చేశామని గతం కంటే కొన్ని పద్దులు తగ్గించామని అధికారులు చెబుతున్నారు. కాని జీవీఎంసీకి వివిధ విభాగాల నుంచి వచ్చే ఆదాయాన్ని రెట్టింపుగా చూపించారు. గతంలో ఎప్పుడూ కూడా రూ. 1749 కోట్లు ఆదాయం జీవీఎంసీకి లభించింది లేదు. 2007 నుంచి పరిశీలన జరిపితే గతంలో అన్ని విభాగాల ద్వారా సుమారు రూ.500 కోట్లు ఆదాయం లభించేది. క్రమేపీ ఇప్పుడు ఆ మొత్తం రూ.1200 కోట్లు వరకు చేరింది. అయితే జీవీఎంసీకి వివిధ విభాగాల ద్వారా లభించే ఆదాయంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధిక మొత్తంలో గ్రాంట్లు ద్వారా నిధులు సమకూరు తాయని అంచనా వేశారు. సుమారు 13 పద్దుల కింద రూ.2064.73 కోట్లు ఆదాయం లభిస్తుందని అంచనా వేశారు. అలాగే జీవీఎంసీకి సొంతంగా అన్ని విభాగాల ద్వారా రూ. .1749.68 కోట్లు ఆదాయం లభిస్తుందని బడ్జెట్ పద్దులో చూపించారు.

## 88 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త



ప్రజలకు మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వము యొక్క ప్రథమ లక్ష్యమని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పెందుర్తి జోన్ 88 వార్డు పరిధిలో సుమారు రూ. 2.94 కోట్ల జీవీఎంసీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ మొల్లి ముత్యాల నాయుడు లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన గాజువాక ను అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. అందులో భాగంగా జీవీఎంసీ నిధులతో 88 వ వార్డులో దువ్వాడ సెక్టార్ - 1 లో సుమారు రూ. 49.95 లక్షలతో కళ్యాణ మండపం, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ బరియల్ గ్రౌండ్ నుండి తర్ల వానిపాలెం రైల్వే బ్రిడ్జి వరకు సుమారు రూ. 19.97 లక్షల తో సిసి రోడ్డు, మంగళ పాలెం లో సుమారు రూ. 19.96 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, సిసి కాలువలు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ టిడ్కో ఇళ్ల నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు రూ.19.98 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ వెనుక నుండి టిడ్కో ఇళ్ళ వరకు సుమారు రూ. 19.96 లక్షల వ్యయంతో తారు రోడ్డు నిర్మాణానికి, అదే ప్రాంతంలో సుమారు రూ. 49.90 లక్షల వ్యయంతో బరియల్ గ్రౌండ్ నిర్మాణానికి, దువ్వాడ సెక్టార్ 1 లో సుమారు 19.99 లక్షల వ్యయంతో ఎస్ డబ్ల్యూ కాలువ, సిసి కల్వర్టు నిర్మాణానికి, అలాగే వార్డులో మంచి నీటి విభాగానికి సంబంధించి సుమారు రూ. 95 లక్షల వ్యయంతో పాత పైపుల స్థానంలో నూతనంగా పైపులు అమర్చుట మొదలైన పనులకు శాసనసభ్యులతో కలిసి శంకుస్థాపన చేసామన్నారు. శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిన చేపట్టి నిర్ణీత సమయానికే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం విశాఖను అభివృద్ధి పథంలో నడిపేందుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గాజువాకల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు ఎంతో కృషి చేస్తుందని తెలిపారు. పారిశ్రామిక వాడ అయిన గాజువాక ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వార్డులోనూ చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే 88వ వార్డులో సుమారు 3 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు నేడు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. కార్పొరేటర్ బొండా జగన్నాథం, తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉపకార్య నిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజనీరు, పలువురు వార్డ్ సచివాలయం కార్యదర్శులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి హీరో సురేష్ గోపికి ఘనంగా స్వాగతం

విశాఖపట్నం, జనవరి 10 ప్రభాతవార్త



కేంద్ర పెట్రోలియం మరియు పర్యాటక శాఖ మంత్రి మరియు మలయాళ సినీ సూపర్ స్టార్ సురేష్ గోపి శనివారం మధ్యాహ్నం మధ్యాహ్నం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బిజెపి మాజీ యంపి జీవీఎల్ నరసింహారావు ఘణంగా స్వాగతం పలికారు. గాజువాక నుండి బిజెపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు కూడా పాల్గొని కండువాతో సత్కరించారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో విశాఖ బీచ్ రోడ్డులో జరిగిన లైట్ హౌస్ పెస్టివల్‌కి, అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ లో జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో జరుగుతున్న ఆత్మనిర్భర్ భారత్ మహా సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారని నరసింగరావు తెలిపారు.

## వాగ్దేవిలో మకర సంక్రాంతి సంబరాలు



విశాఖపట్నం జనవరి 10 ప్రభాతవార్త

అక్కయ్యపాలెం వాగ్దేవి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల రంగవల్లికలను తీర్చిదిద్ది గంగిరెద్దుల ప్రదర్శన నిర్వహించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ యంవివి సత్య నారాయణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మన భారతీయ సనాతన సాంప్రదాయంలో భాగమైన మకర సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎం శ్రీలక్ష్మి శైలజ నేతృత్వంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించగా పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీలు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు

ఆరిలోవ, జనవరి 10, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పేదలకు అందజేశారు. విశాలాక్షి నగర్‌లో ఉన్న సవేరా గ్యాస్ ఏజెన్సీ వారు గ్యాస్ కనక్షన్ లేని పేద కుటుంబాలకు ఉచితంగా ఫుల్ సిలెండర్, గ్యాస్ స్టవ్, రెగ్యులేటర్, గ్యాస్ పైపు, సుమారు, రూ. 5000 విలువ చేసే గ్యాస్ కనెక్షన్లు 80మంది లబ్ధిదారులుకు పంపిణి చేశారు. సావేరా గ్యాస్ ఏజెన్సీ, డీలర్ ఒమ్మి నిర్మల కుమారి, రాష్ట్ర టీడీపీ అర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచకర్లకు సంక్రాంతి శుభాకాంక్షలు



గాజువాక,జనవరి 10,ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లా రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్‌తో పాటు టీడీపీ నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దుశ్శాలువా కప్పి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ 2026 సంవత్సరం ప్రజలందరికీ సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టామని, పెండింగ్ పనులకు కూడా ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. త్వరలో జరగనున్న జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్పొరేటర్లకు సూచించారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం జీవీఎంసీలో అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ 85వ వార్డులో రోడ్లు, డ్రైనేజీ పనులు చాలా వరకు పూర్తయ్యాయని, సామాజిక భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, టీడీపీ నాయకులు కొర్రాయి జగదీష్, బండారు చందు రమేష్, పలక అచ్చుతు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి సురేష్ గోపికి ఘన స్వాగతం

గాజువాక,జనవరి 10,ప్రభాతవార్త



కేంద్ర పెట్రోలియం, పర్యాటక శాఖ మంత్రి, మలయాళ సినీ సూపర్‌స్టార్ సురేష్ గోపి శనివారం మధ్యాహ్నం విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఘనంగా స్వాగతం పలికారు. గాజువాక నుంచి బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డా. కరణంరెడ్డి నరసింగరావు కూడా పాల్గొని కండువాతో సత్కరించారు. అనంతరం కేంద్ర మంత్రి సురేష్ గోపి రోడ్డు మార్గంలో విశాఖ బీచ్ రోడ్డులో నిర్వహించిన లైట్ హౌస్ ఫెస్టివల్ను సందర్శించారు. తదుపరి ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో జీవీఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఆత్మనిర్భర్ భారత్ మహా సంక్రాంతి వేడుకల్లో' పాల్గొన్నారు.

### పోలీస్ కమిషనర్, విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ చైర్మన్ శంఖబ్రత ఆధ్వర్యంలో

## 'ప్రో-విజిల్ల సంస్థలో సైబర్ అవగాహన సదస్సు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (విసిఎస్సి) సెక్రటేరియట్ అధికారిక ప్రారంభోత్స వం అనంతరం, విసిఎస్సి తొలి 'సైబర్ అవగాహన కార్యక్రమాన్ని' ఘనంగా నిర్వహిం చింది. విసిఎస్సి చైర్మన్, విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఈ కీలకమైన అవగాహన సదస్సుకు నాయకత్వం వహించారు. ఇది విసిఎస్సి చేపట్టిన మొదటి ప్రధాన బాహ్య ప్రచార కార్యక్రమం.నేటి డిజిటల్ యుగంలో ఎదురవుతున్న సవాళ్లను పరిష్కరించడానికి ఈ సదస్సు ఒక ముఖ్యమైన వేదికగా నిలిచింది. సాంకేతిక నిపుణులను ఉద్దేశించి ప్రసంగించిన కమిషనర్ గారు, పెనవేసుకుపోయిన నేటి ప్రపంచంలో సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు.

### సదస్సులోని ముఖ్యాంశాలు

ప్రభావం.. తీవ్రత: అంతర్జాతీయంగా, స్థానికంగా పెరుగుతున్న సైబర్ ముప్పుల గురించి చైర్మన్ వివరించారు. వ్యక్తిగత, ఆర్థిక డేటా ఏ విధంగా ప్రమాదంలో ఉందో ఉదాహరణలతో వివరించారు. నేరస్తుల పనితీరు: ఫిషింగ్, సోషల్ ఇంజనీరింగ్, గుర్తింపు దొంగతనం వంటి సైబర్ నేరగాళ్లు ఉపయోగించే అధు నాతన పద్ధతులపై అవగాహన కల్పించారు. నేరాల రకాలు: ఆర్థిక మోసాలు, రాన్సమ్‌వేర్ నుండి సైబర్ బుల్లి యింగ్, డేటా ఉల్లంఘనల వరకు ఉన్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి పాల్గొన్నవారికి వివరించారు. నివారణ, ఫిర్యాదు.. 'సైబర్ హైజీన్ల- అంటే ఉద్యోగులు తమ డిజిటల్ భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సదస్సులో ప్రత్యేకంగా చర్చించారు. ఏదైనా సైబర్ నేరం జరిగినప్పుడు వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (1930) ద్వారా లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.ఈ సదస్సులో 'ప్రో-విజిల్ల ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా ప్రశ్నోత్తరాల సమయంలో వారు అడిగిన ప్రశ్నలు వారి డిజిటల్ పరిజ్ఞానాన్ని , భద్రత పట్ల వారికి ఉన్న బాధ్యతను చాటిచెప్పాయి. ఈ సందర్భంగా విసిఎస్‌సి అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి మాట్లాడుతూ.. ఈ ప్రారంభ సెషన్ నిర్వహించినం దుకు ప్రో-విజిల్ బృందానికి, నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కార్పొరేట్ సంస్థల కోసం మరిన్ని అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆమె పేర్కొన్నారు. విసిఎస్సి సైబర్ సెక్యూరిటీ జాయింట్ సెక్రటరీ కిషోర్ దాసరి మాట్లాడుతూ.. విశాఖపట్నంలోని ఐటీ కమ్యూనిటీ భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని, ఈ పరంపరను ఇలాగే కొనసాగిస్తామని తెలిపారు.

## అల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌లో కార్పొరేటర్ లావణ్య ఉత్తీర్ణత

గాజువాక, జనవరి 10,ప్రభాతవార్త



అల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్‌లో ఉత్తీర్ణత సాధించిన జీవీఎంసీ 58వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు గులిగిందాల లావణ్యకు పలువురు హార్దిక శుభాకాం క్షలు తెలిపారు. ప్రజాసేవతో పాటు న్యాయరంగం లోనూ సత్తా చాటుతూ సాధించిన ఈ విజయం పై అభిమానులు, పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు. ప్రజాప్రతినిధిగా ఆమె సేవలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఐటీబిపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఆనందపురం, జనవరి 10, ప్రభాతవార్త



మండలంలోని పందలపాకలో శనివారం ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన బెటాలియన్ కమాండెంట్ హరిసింగ్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా గ్రామీణ ప్రాంత వాసులకు ఆరోగ్య సేవలు అందించి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యం విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అంటురోగాలు సోకకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. బెటాలియన్‌లో ఉన్న ప్రధాన మంత్రి జన ఔషధ కేంద్రంలో అతి తక్కువ ధరలకే మందులు లభిస్తాయని అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 60 మందికి తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.

## బింగో సర్కస్‌ని తిలకించిన పాప హోమ్ బాలికలు



విశాఖపట్నం జనవరి 10 ప్రభాతవార్త

దేశంలోనే ప్రాచుర్యం పొందిన విశేషమైన ఖ్యాతిగాం చిన ప్రస్తుతం విశాఖలో వేపగుంటకు సమీపంలో ప్రదర్శనలు ఇస్తున్న బింగో సర్కస్‌ను సీతమ్మధార పాపహోమ్ నందు ఆశ్రయం పొందుతున్న బాలికలు తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేసి డిజిపికి కృతజ్ఞతలు తెలిపారు. మహా నగర విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఇటీవల డీజీపీగా పదోన్నతి పొందిన పాపహోమ్‌కి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న శంఖ బ్రత బాగ్జి పాపాహోమ్ బాలికలు సర్కస్ తిలకించేందుకు తగు చర్యలు చేపట్టి వారితో పాటు సర్కస్ తిలకించారు. వీరితో పాపహోమ్ అధ్యక్షుడు డి సూర్యప్రకాశరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లుగీత సంఘాల వన సమారాధన విజయోత్సవ సభ

ఆనందపురం, జనవరి 10, ప్రభాతవార్త



ఆనందపురంలో శనివారం భీమిలి నియోజకవర్గం కల్లుగీత సహకార సంఘాల వన సమారాధన విజయో త్సవ సభను నిర్వహించారు. చిట్టిబోయిన రాము అధ్యక్షతన జరిగిన ఈ సభకు తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, యాత సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగటి రామరాజు (రాము) ముఖ్య అతిథులుగా హాజరై జనవరి 4న జరిగినటువంటి వన సమారాధన కార్యక్రమం గీత సహోకులాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిందని చెప్పారు. ఘనంగా జరగడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. అంగటి రాము మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నిర్వహించే కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాతసాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు అంగటి మూర్తి, పట్నాల వెంకటేష్, రీసు రమణ, గండిబోయిన రమణ, కాకర ఎల్లారావు, గురుమూర్తి గండిబోయిన సత్యం, భీమిలి నియోజకవర్గంలోని కల్లుగీత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోక్సో చట్టం కింద బాలల రక్షణ చర్యలు బలోపేతం

### - అధికారులతో సమావేశం నిర్వహించిన సిపి శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

నగర పోలీసు సమావేశమందిరం (టెంపుల్ ఆఫ్ లెర్నింగ్)లో శనివారం ఫోక్సో చట్టం కింద బాలల రక్షణ చర్యలను బలోపేతంపై అధికారుల తో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సమావేశ నిర్వహించారు.. ఫోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తుల రాజశేఖర్, అలాగే నగరంలోని ఎంఎస్కే ప్రతినిధులు, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. న్యాయం, రక్షణ, బలహీన వర్గాల సాధికారత పట్ల ఉన్న సమిష్టి కట్టుబాటును ఈ సమావేశం ద్వారా ప్రతిబింబించింది. ఈ సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి పాక్సో చట్టం అమలు వ్యూహాలపై సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. ఆయన ప్రాక్టివ్ పోలీసింగ్ చర్యలు, అధికారుల సామర్థ్యాభివృద్ధి, సమాజ అవగాహన కార్యక్రమాలు, బాధితుల కేంద్రంగా ఉండే విధానాలపై దృష్టి సారించారు. పోలీస్, న్యాయవ్యవస్థ, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత, ఫోరెన్సిక్ పద్ధతుల వినియోగం ద్వారా సాక్ష్య సేకరణను మెరుగుపరచడం, ఆలస్యాలను తగ్గించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తుల రాజశేఖర్ కోర్టు ప్రక్రియల్లో ఎదురయ్యే సవాళ్లు సాక్ష్య సమస్యలు, విధానపరమైన ఆలస్యాలు గురించి స్పష్టంగా చర్చించారు. కేసులను సున్నితంగా నిర్వహించడం, పట్టుదలతో ముందుకు సాగడం అవసరమని ఆయన సూచించారు.సమావేశం చివరగా సమిష్టి సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ "ఒంటరిగా మైలురాళ్లు సాధిస్తాం, కానీ కలిసి న్యాయం , రక్షణ వారసత్వాలను నిర్మిస్తాం" అని నిర్ణయించారు. విఎంఎం, పోలీస్ కమిషనర్ బాలల హక్కులను కాపాడటానికి భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## సంస్కృతికి చిహ్నం సంక్రాంతి

### 23 నుంచి జిల్లా స్థాయి నృత్యపోటీలు

విశాఖపట్నం జనవరి 10 ప్రభాతవార్త



మన సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా సంక్రాంతి పండుగ నిర్వహించుకుంటామని వివిఎంఆర్ డిఎ చైర్మన్ ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. శనివారం డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం సంక్రాంతి సంబరాలు ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ భావి తరాలకు ఇటువంటి పండుగలు దిక్సూచిగా నిలుస్తా యని.. సామాజిక ప్రగతికి తోడ్పాటునందిస్తాయన్నారు. ప్రపంచంలో బ్రహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యా లయం సేవలు ప్రశంసనీయమన్నారు. బ్రహ్మకుమారిస్ బికె రామేశ్వరి మాట్లాడుతూ శాంతి, సౌభాగ్యం, సంక్షేమ కుటుంభ సమేత కలయికల పండుగ సంక్రాతి అన్నారు. పెద్దల పండుగ అని పిలుచుకునే ఈ పం డుగ సందర్భంగా మన పూర్వీకులను గౌరవించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.. అలాగే భోగి సంక్రాంతి కనుమ పండుగలు విశిష్టతను తెలియజేశారు. జాతీయ జర్నలిస్ట్‌ల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కళలను, సంస్కృతి సంప్రదాయలను నేటి తరంలో అవగాహన పెంచడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక చింతన మనలో క్రమశిక్షణను ఆత్మ స్థైర్యాన్ని పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, సిస్టర్ సోమేశ్వరి తదితరులు పాల్గున్నారు. అనంతరం జర్నలిస్ట్ సోదరులకు ప్రత్యేకంగా తయారుచేసిన మిఠాయిలు పంపిణీ చేసారు.

### 23 నుంచి జిల్లా స్థాయి డాన్స్ పోటీలు

జనవరి 23వ తేది నుంచి రెండు రోజుల పాటు విశాఖ జిల్లా స్థాయి డాన్స్ పోటీలను నిర్వహిస్తున్నామని రమేశ్వరి పేర్కున్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ అర్ట్స్ సౌజన్యం తో సీతమ్మధారలో శ్రీ వెంకటేశ్వర టెంపుల్ ఎదురుగా ఉన్న ఏ.పీ.ఎస్.ఈ.బి. కాలనీ సమావేశ మందిరంలో 23వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఈ పోటీలు శాస్త్రీయ, జానపద అంశాల్లో సోలో, డ్యూయెట్, ట్రియో (ముగ్గురు) విభాగాల్లో జరుగుతాయన్నారు. 12 సంవత్సరాల లోపు వారిని జూనియర్స్ గాను, 13 ఏళ్ళు పైబడిన వారిని సీనియర్స్ గాను పోటీల్లో పరిగణించడం జరుగుతుందన్నారు. ప్రతి విభాగాల్లోనూ ప్రథమ,ద్వితీయ, తృతీయ, రెండు ప్రోత్సాహక బహుమతులను విజేతలకు అందించడం జరుగుతుందన్నారు. పాల్గొన్న ప్రతి నృత్య కళాకారులకు ప్రశంసా పత్రాలను అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల విశాఖ జిల్లాకు చెందిన నృత్య కళాకారులు ఈ నెల 25వ తేదీ లోపు 8522990123 ఫోన్‌లో సంప్రదించి ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని జానకి తెలియజేసారు.

## గోస్తనీ విద్యాపీఠ్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



పద్మనాభం ,జనవరి 10, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ విద్యాపీఠ్ లో పాఠశాల యాజమాన్యం ముందుస్తు సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కనుమరుగవుతున్న పండగ సాంప్రదాయాలను తెలియ జేయడానికి గ్రామంలో విద్యార్థులు కోలా టాలు, తప్పిటగుళ్లు, కొమ్మదాసరి తదితర వేసదారణలు, ఎడ్లబండ్లుపై ధాన్యం బస్తాలతో ర్యాలీ చేసారు. అనంతరం పాఠశాలలో గాలిపటాలు, కోడి పందెంలు, బోగిశాలలు, బోగిమంటలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంటు కాళ్ల మనోహర్, పాఠశాల వ్యవస్థపకులు కాళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

## శంకరమఠంలో ముగిసిన అన్న ప్రసాద వితరణ



విశాఖపట్నం, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్, శ్రీ అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ అధ్వర్యంలో శంకరమఠం పీఠంలో 81 రోజులుగా జరుగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. పైల ఆది మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఈ ఏడాది అక్టోబరు 22న ప్రారంభమై శనివారంతో ముగిసింది. డా. పైల ఆది మోహన్ రెడ్డి మాట్లాడుతూ 81 రోజులపాటు జరిగిన అన్నప్రసాద వితరణలో ప్రతిరోజు మధ్యాహ్నం మాలధారణ భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారని వివరించారు. శ్రీ అయ్యప్పస్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆది మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో విస్తృతంగా అవగాహన సభలు

పద్మనాభం, జనవరి 10, ప్రభాతవార్త



దొంగతనాలు నివారణ చర్యలలో భాగంగా దొంగతనాలపై అవగాహన కార్యక్రమాలను మండలం లో పలు గ్రామాలలో పద్మనాభం క్రైమ్ ఎస్ఐ. జి.వెంకటరావు విస్త్రుతంగా చేపడుతు న్నారు. ఈ మేరకు శనివారం మద్దిగ్రామంలో ప్రజలకు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పగటిపూట, రాత్రి జరిగే దొంగతనాలే కాకుండా మెడలో గొలుసు దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంను ఇప్పటికే పది గ్రామాలలో నిర్వహించారని చెప్పారు.

## సమాజంలో మార్పు తీసుకురావడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం

### ప్రభుత్వానికి ప్రజల స్వరం చేరవేయడంలో జర్నలిస్టులు కీలక బాధ్యత వహిస్తున్నారు -విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలపై మీడియాతో ఎప్పుడూ సమన్వయంతో పనిచేస్తాం -ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ -సిఎండిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎస్సీఆర్డబ్ల్యూఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్



(విశాఖపట్నం - ప్రభాతవార్త)

సమాజంలో మార్పు తీసుకురావడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం అని ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ అన్నారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ అధ్యక్షుడు బంగారు అశోక్ కుమార్ ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రూపొందించిన డైరీ ని ఆయనకు అందజేసే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు..అసోసియేషన్ కార్యకలాపాలు, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, మీడియా పాత్రపై చర్చించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందని ఈ సందర్భంగా సీఎండి పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలను నిర్భయంగా తెలియజేయడమే కాకుండా ప్రభుత్వానికి ప్రజల స్వరం చేరవేయడంలో జర్నలిస్టులు కీలక బాధ్యత వహిస్తున్నారన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించిన అంశాలపై మీడియాతో ఎప్పుడూ సమన్వయంతో పనిచేస్తాం అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మీడియా సూచనలు తమకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.స్మార్ట్ సిటీ అభివృద్ధిలో మీడియా సానుకూల పాత్ర అభినందనీయం అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఎస్సీ ఆర్డబ్ల్యూఏ చేపడుతున్న కార్యక్రమాలు శుభపరిణామం" అని తెలిపారు.

## పండగలకు వెళ్లే కుటుంబాలు జాగ్రత్తలు తీసుకోవాలి

అనందపురం, జనవరి 10, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆనంద పురం క్రైమ్ ఎస్ఐ షేక్ షరీఫ్ చెప్పారు. పండగకు సొంత ఊరు వెళ్లాలనుకునే వారు గృహాలకు పటిష్టమైన తాళాలు వేయడంతో పాటు చుట్టుపక్కల వారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచిం చారు. అలాగే బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను వెంట తీసుకెళ్ళడమో లేదా బ్యాంక్ లాకర్లో భద్రపరచాలని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే వెంటనే 9490624727 నంబర్‌కు ఫోన్ ద్వారా తమకు సమాచారం అందించాలని క్రైమ్ ఎస్ఐ షేక్ షరీఫ్ కోరారు.

## 17న పోలీస్ బ్యారెక్స్‌లో బహిరంగ వేలం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాల నుంచి సేకరించబడిన నిరుపయోగమైన ఇనుము, అల్యూమినియం, చెక్క, ప్లాస్టిక్ వస్తువులు వాటి భాగాలను బహిరంగ వేలం వేయనున్నట్లు పోలీస్ అధికారులు శనివారం ప్రకటనలో తెలిపారు. ఈ వేలం ఈ నెల 17న ఉదయం 10 గంటలకు ఆర్మ్‌డు రిజర్వ్ పోలీస్ బ్యారెక్స్ ప్రాంగణంలోని గ్రౌండ్‌లో పోలీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలానికి సంబంధించిన వస్తువులను ఆసక్తిగల వేలందారులు ఈ నెల 12 నుంచి ఉదయం 10 గంటల నుంచి పరిశీలించవచ్చని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు అడిషనల్ డీసీపీ కార్యాలయం, ఆర్మ్‌డు రిజర్వ్ పోలీస్ బ్యారెక్స్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.

## సంక్రాంతి పండుగ వేళ ట్రాఫిక్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ వేళ ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిగువ స్థాయి అధికారులకు పోలీస్ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్డు భద్రతా, ట్రాఫిక్ సమస్య లపై పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత విభాగం ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా, రాబోయే 10 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేయాలని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు. పండుగ రద్దీ దృష్ట్యా టోల్ గేట్ల వద్ద వాహనాలు నిలిచిపోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ట్రాఫిక్ ఫ్లోను నిరంతరం పర్యవేక్షించాలి అని ఆదేశించారు. ఈ పండుగ సీజన్‌లో కేవలం జరిమానాలు విధించడం పైనే కాకుండా, ప్రయాణికులను రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని ఎస్పీ స్పష్టం చేశారు. అతివేగం, అజాగ్రత్త వల్ల కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు సున్నితంగా వివరించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కేంద్రీయ సైనిక్ బోర్డ్‌తో ఐఐఏఎం ఎంఓయూ

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



ఎంవీపీ కాలనీలోని ఐఐఏఎం, న్యూఢిల్లీలోని కేంద్రీయ సైనిక్ బోర్డ్ (కేఎస్బీ) పశ్చిమ బెంగాల్లోని రాజ్య సైనిక్ బోర్డ్ (ఆర్ఎస్బీ)లతో ఎంఓయూ కుదుర్చుకుంది. మిలటరీ ఉద్యోగుల ను మేనేజ్మెంట్ విద్య ద్వారా శక్తివంతం చేయ డంలో భాగంగా ఈ ఎంఓయూ చేసుకున్నట్లు శనివారం ఐఐఏఎం యాజమాన్యం ప్రకటనలో తెలిపింది. ఈస్ట్రన్ నేవల్ కమాండ్ హెడ్‌క్వార్టర్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కమోడోర్ ముత్తురామన్. ఐఐఏఎం డీన్ డాక్టర్ సుంకరి రవీంద్రలు ఎంఓయూలపై సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఐఐఏఎం బీస్కూల్ డైరెక్టర్ జనరల్ ఆచార్య కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈ ఎంఓయూ సైనికుల విద్యానైపుణ్యం, కార్పోరేట్ మెనేజ్మెంట్ మధ్య సహకారాన్ని అందిస్తుందన్నారు. వ్యాపార వాతావరణంలో వారు రాణించడానికి అవసరమైన నైపుణ్యాన్ని, విద్యార్హతలను అదించనున్నట్లు తెలిపారు. డిఫెన్స్ ప్రోగ్రామ్స్ అడ్వైజర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్ మిలటరీ సిబ్బంది కోసం ఐఐఏఎం రూపొందించిన మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్, అర్హత ప్రమాణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏయూ మాజీ వీసీ ఆచార్య నాగేశ్వరరావు. లా యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య వై.సత్యానారయణ, గ్రూప్ కెప్టెన్ అల్లం ప్రభాకర్, కల్నల్ పార్థ ప్రతిమ్ బారిక్ పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ యంత్రం లాంచింగ్

విశాఖపట్నం,జనవరి 10, ప్రభాతవార్త



నగరానికి చెందిన నేవల్ డాక్యార్డ్ మాజీ ఉద్యోగి మార్గానా రామ రావు డాక్యార్డ్ లో వెహికల్ సూపెర్వైసర్ గా పనిచేసారని తెలిపారు. డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాలుష్యం ఎక్కువగా ఉన్న నేవల్ బస్సులు, ట్రక్‌లకు ఈ పరికరాన్ని కాలుష్య నియంత్రణకు ఉపయోగించినట్టు తెలిపారు. దీనికి నేవల్ మేనేజ్మెంట్ నేవీ మెడల్ అవార్డును కూడా అందజేసిందని తెలిపారు. ఈ విషయం పై భారత ప్రభుత్వం స్పందించి పేటెంట్ కూడా ఇవ్వడం జరిగింది. దీనికి ముఖ్య కారణం కాస్ట్ డివైస్ అని దీనిలో కార్బన్ నైట్రేట్‌లు, మోనోక్సిడె, సల్ఫేర్ తదితర పోల్యూటెంట్స్ లిక్విడ్ రూపంలో కలెక్ట్ అవ్వడం, దాన్ని తిరిగి రిసైకిల్ చేస్తే బై ప్రోడక్ట్‌గా ఉపయోగపడుతుందని, ఇటువంటి ఆవిష్కరణ ఇంత వరకు జరగలేదని, ఇదొక అద్భుతమైన ఆవిక్షరణగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దామోదరన్ సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ మొదటి వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ సత్య నారాయణ, ప్రస్తుత వైస్ చైర్మన్ అండ్ ఎమ్ డి ఏపి గిరిజన కార్పొరేషన్ ఐఎఎస్ డాక్టర్ బి టి రావు, ఏయు జూలజీ ప్రొఫెసర్ భారత లక్ష్మి, సెంచూరియన్ యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్, ఏపిఈపిడిసిఎల్ అనకాపల్లి సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. ప్రసాద్, నోవెల్ పేటెంట్ మేనేజర్ గంభీరమ్, ఎస్ ఏ ఎన్ రాజు తదితరులు పాల్గొని కాలుష్య నియంత్రణ యంత్రాన్ని రూపొందించిన మార్గనా రమా రావు ను అభినందించారు.




# అనకాపల్లి వర్తక సంఘానికి పూర్వవైభవం తీసుకురావాలి

**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల ఆకాంక్ష**

**అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

గత ఎనిమిది దశాబ్దాలుగా విద్య,వైద్య, సామాజిక పరమైన సేవలందిస్తున్న అనకాపల్లి వర్తక సంఘానికి పూర్వవైభవం సంతరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఆకాంక్షించారు. అనకాపల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆదినారాయణ హైస్కూల్ స్థాపించి 75 సంవత్సరాలు కొణతాల వెంకటస్వామి నాయుడు ప్రసూతి హాస్పిటల్ (గోసాసుపత్రి) స్థాపించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా అనకాపల్లి రింగ్ రోడ్డులో బెల్లం మార్కెట్ యార్డ్ లో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అనకాపల్లికి ప్రత్యేకత ఉందని అనకాపల్లి పేరు చెప్తే వెంటనే జ్ఞాపకం వచ్చేది అనకాపల్లి వర్తక సంఘం. అనకాపల్లికి ఈ వర్తక సంఘానికి విడదీయరాని అనుబంధం ఎంతో ఉందని మహాత్మాగాంధీ స్ఫూర్తితో స్థాపించబడ్డ సంఘం ఈ గౌరీ సంఘం, ఎవరిమీద ఆధారపడకుండా స్వయం శక్తితో బతకాలనే, స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలని ఆయన పిలుపు మేరకు పెద్దలందరూ కలిపి 1942లో ఈ వర్తక సంఘాన్ని స్థాపించడం విశేషమన్నారు. దీని ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని రైతు ప్రజలు ప్రయోజనాలు, వర్తక ప్రయోజనాలు, కార్మిక ప్రయోజనాలు, గ్రామ ప్రయోజనాలు ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో మనమే అభివృద్ధి పరుచుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సంస్థను స్వతంత్రం రాకముందు స్థాపించారు. ఈ సంస్థ ద్వారా ప్రసూతి హాస్పిటల్, కాలేజీలు స్కూల్లో నిర్మించడం జరిగిందని అన్నారు. ఈ సంస్థ చేసే ధర్మం ద్వారా ఎన్ని ఆటుపోట్లు వచ్చిన సుదీర్ఘంగా 83 సంవత్సరాల నిలబడిందంటే పెద్దలందరూ కలిసి త్రికరణ శుద్ధిగా పనిచేయడం అని అన్నారు. అత్యుత్తమ ప్రతిభ కలిగిన గైనకాల జిస్టుచే ఉచితంగా వైద్య సేవలు అందించిన ఏకైక వైద్యాలయం మన వర్తక సంఘ వారి సేవా దృక్పథానికి నిదర్శమని అనకాపల్లి వర్తక సంఘం వెంకటస్వామి నాయుడు 100 పడకల ప్రసూతి ఆసుపత్రిలో నామమాత్రపు ఫీజుతో అత్యుత్తమ ఉత్తమ సేవలందిస్తున్న ప్రసూతిని నిలియం అన్నారు. అలాగే పిల్లలు చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేని వారు ఉన్నారని భావించి గవర్నమెంట్ ఫీజుల తరహా ఈ వర్తక సంఘం కాలేజ్ నడపబడుతుందని అన్నారు.






ఇలాంటి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఇలాంటి సంస్థ ను మనం కాపాడుకోవాలని అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సంస్థ మీద ఆధారపడి కార్మికులను కాపాడుకోవాలని, దానికోసం ఈ మార్కెట్ బెల్లం మార్కెట్లో ఒక రైతు బజారు ఏర్పాటు చేయడం జరుగుతుందని తద్వారా వారికి ఉపాధి దొరుకుతుందని అన్నారు. సంక్రాంతి పండగ పురస్కరించుకొని ప్రతి సంవత్సరం వలె సుమారు 4000 మంది పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ అభినందనదాయకము అని ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘ అద్యక్షులు కొణతాల లక్ష్మీనారాయణ ,మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చి కోర్ రాము. వర్తక సంఘ యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు

## ఆజన్మాంతం కాంగ్రెస్ శ్వాసగా అప్పలనాయుడు

**- నేడు అనకాపల్లిలో శతజయంతి వేడుకలు**



SRI. S.R.A.S. APPALA NAIDU
(Ex . MINISTER. EX., M.P)

**అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**

వరుసగా అనకాపల్లి నుండి మూడు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా, పరవాడ నుండి ఎమ్మెల్యేగా పలు అత్యున్నత పదవులు నిర్వహించి, పదవులకే వన్నెతెచ్చిన దివంగత ఎస్ ఆర్ ఏ ఎస్ అప్పలనాయుడు శతజయంతి వేడుకలను ఆదివారం అనకాపల్లిలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గౌరీ సంక్షేమ సంఘం నేతృత్వంలో జరిగే ఈ ఉత్సవాలకు పెద్దసంఖ్యలో ఆయన అభిమానులు తరలిరానున్నారు. ఎస్ ఆర్.ఎ.ఎస్. అప్పలనాయుడు(1925 1996) సరగడం రామ ఆది సూరి అప్పలనాయుడు భారత పార్లమెంటు సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా సేవలందించిన ప్రముఖ రాజకీయ నాయకులు. వ్యక్తిగత వివరాలు: .. జననం: 6 నవంబర్, 1925 పెందుర్తి, విశాఖపటణం జిల్లా. .. మరణం: 1996 (7071 ఏళ్ళ వయసులో). .. రాజకీయ పార్టీ: భారత జాతీయ కాంగ్రెస్. రాజకీయ ప్రస్థానం: .. ప్రారంభం: 1944 నుండి 1964 మధ్య నాలుగు సార్లు గ్రామ మున్సిబ్‌గా పనిచేశారు. ఆ తర్వాత 1964 నుండి 1967 వరకు గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. .. శాసనసభ సభ్యునిగా ): 1967లో పరవాడ నియోజకవర్గం నుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయ్యారు. .. మంత్రిగా: 1969 నుండి 1971 వరకు రాష్ట్ర మత్స్య మరియు రేవుల శాఖ మంత్రిగా పనిచేశారు. .. లోక్‌సభ సభ్యునిగా అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుండి వరుసగా మూడు సార్లు ఎన్నికయ్యారు: .. 5వ లోక్‌సభ (1971-77) .. 6వ లోక్‌సభ (1977-80) 7వ లోక్‌సభ (1980-84) .. ఇతర పదవులు: 198283 కాలంలో విశాఖపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా వ్యవహరించారు. స్మారక చిహ్నాలు: .. ఆయన జ్ఞాపకార్థం విశాఖపట్నంలోని పెందుర్తి జంక్షన్ వద్ద 1990లలో ఒక కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. .. 2016లో కాశింకోటలో కూడా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## పార్టీలో కష్టపడిన వారికే నామినేటెడ్ పదవులు ఇస్తాం

**అనకాపల్లి జనవరి 10: ప్రభాతవార్త**



టిడిపి పార్టీలో కష్టపడిన వారికే నామినేటెడ్ పదవులు ఇస్తామని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి ఉత్తమ కార్యకర్తలకు అవార్డులను వారు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రేణులందరు మై టీడీపీ యాప్ ద్వారా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చేరావేయాలి అన్నారు. అనకాపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ కార్యక్రమాలలో విశేష కృషి చేసిన 31మంది యూనిట్, బూత్ ఇంచార్జిలకు ఉత్తమ కార్యకర్త అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జీలు, పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సేవలు మరువలేనివి: గుడివాడ అమర్నాథ్

**రాంబిల్లి జనవరి 10 ప్రభాతవార్త**







సుదీర్ఘ కాలం పాటు సర్పంచిగా నెట్టెం సత్యనారాయణ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు, ఇటీవల మరణించిన సత్యనారాయణ (80) పెద్దకర్మను శనివారం తన స్వగ్రామం మామిడి వాడ లో నిర్వహించారు, ఆయన చిత్రపటానికి అమర్నాథ్ మరియు వైకాపా నేతలు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు, అనంతరం జరిగిన సంతాప సభలో అమర్నాథ్ మాట్లాడుతూ సర్పంచిగా ఆయన గ్రామంలో చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట, నియోజకవర్గాల ఇన్చార్జీలు కరణం ధర్మశ్రీ, కంబాల జోగులు, మలసాల భరత్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ డి.వి సూర్యనారాయణ రాజు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, ఉక్కు కార్మిక సంఘం నాయకుడు మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులతో సత్యనారాయణకు అనుబంధం ఉందని గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పి. కిషోర్ రాజు, బొద్దపు ఎర్రయ్య దొర, దేశం శెట్టి శంకర్రావు, ఏపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు ఎన్. వి. సూర్యనారాయణ, జెడ్.పి.టి.సి ధూళి.నాగరాజు, జనసేన మండల అధ్యక్షుడు పప్పల నూకన్న దొర, మరియు పలు గ్రామాల సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు.. అలరించిన నృత్యాలు

**యస్.రాయవరం జనవరి 9 ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన యస్ రాయవరం గ్రామంలో గురజాడ విద్యానికేతన్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్కటి పండుగ వాతావరణంలో చిన్న పిల్లలు నృత్యాలు అలరించాయి.హరిదాసులు వేషధారణలకను విందు చేశాయి. ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి అన్ని తరగతి చదువుతున్న విద్యార్థుల వరకు బోగి మంటలు సంబరాల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో వచ్చి పండుగ వాతావరణానికి మరింత శోభను తెచ్చారు. పిల్లల గ్రామీణ ప్రాంత సాంప్రదాయ వస్త్రధారణ తో పాటలతో నిజమైన సంక్రాంతి ముందే వచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతీ పండుగను నిర్వహిస్తున్నామని, పిల్లలు మన ప్రాచీన సాంప్రదాయాలను మర్చిపోకూడదు అనే ఉద్దేశంతో విద్యార్థులతో నిర్వహిస్తున్నామన్నారు. సంక్రాంతి పండుగ అంటే కేవలం విందులు, వినోదాల కోసం మాత్రమే కాదని. ఇది మన సాంప్రదాయాలకు ముడిపడి ఉన్న సంబంధమ ని, దీని యొక్క గొప్పతనాన్ని అందరికీ తెలియజేయడానికి నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు సామాజిక, సాంస్కృతిక ,క్రీడా అభ్యున్నతి కోసం ప్రత్యేక సిబ్బందిని కూడా నియమించి శిక్షణ ఇస్తున్నామన్నారు. సుహృద్భావ వాతావరణంలో విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలోపాఠశాల అధ్యాపక, బోధనేతర సిబ్బందికి. విద్యార్థులకు బహుమతి లు అందజేశారు.



## సంక్రాంతి పండుగ వేళ ట్రాఫిక్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, జనవరి 10, ప్రభాతవార్త**



(ప్రభాత వార్త) సంక్రాంతి పండుగ వేళ ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా దిగువ స్థాయి అధికారులకు పోలీస్ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ రోడ్డు భద్రతా, ట్రాఫిక్ సమస్యలపై పలు సూచనలు చేశారు. రోడ్డు భద్రత విభాగం ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా, రాబోయే 10 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేయాలని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులను ఆదేశించారు. పండుగ రద్దీ దృష్ట్యా టోల్ గేట్ల వద్ద వాహనాలు నిలిచిపోకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ట్రాఫిక్ ఫ్లోను నిరంతరం పర్యవేక్షించాలి అని ఆదేశించారు. ఈ పండుగ సీజన్‌లో కేవలం జరిమానాలు విధించడంపైనే కాకుండా, ప్రయాణికులను రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంపై దృష్టి సారించాలని ఎస్పీ స్పష్టం చేశారు. అతివేగం, అజాగ్రత్త వల్ల కలిగే ప్రమాదాల గురించి వాహనదారులకు సున్నితంగా వివరించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## రాజముద్రతతో పుస్తకాల పంపిణీ

**మాకవరపాలెం జనవరి 10 ప్రభాతవార్త**



రైతులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించే విధంగా రాజముద్రతతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో సర్పంచ్ అల్లు రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి నర్సీపట్నం ఆర్డిఓ పాల్గొన్నారు. రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన అనంతరం ఆర్డీవో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు గతంలో రీసర్వే ఆధారంగా పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు భూముల విస్తీర్ణంలో తేడాలు, అనుమానాలు ఉంటే రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. రైతుల నుంచి అభ్యర్థన స్వీకరించి, అవసరమైన మేరకు సవరణ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో రైతులను పాలకులు చిన్న చూపు చూశారన్నారు. దీనిలో భాగంగానే రైతులకు చెందిన జరాయితి భూములకు జగన్ బొమ్మ ముద్రించి రైతులకు అందజేయడం దారుణమన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల ఆత్మగౌరవాన్ని నిలబడుతూ ప్రభుత్వ రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలను ముద్రించి రైతులకు అందజేయడం జరుగు తుందన్నారు. దీంతో ప్రస్తుత ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. కార్యక్రమంలో డి.టి,(సర్వే) కృష్ణమూర్తి, మండల సర్వే వెంకటేశ్వరరావు, గ్రామ రెవెన్యూ అధికారి ఈశ్వరరావు గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో శెట్టిపాలెం రైతులు పాల్గొన్నారు.

## హెరిటేజ్ పాడి రైతులకు పండగ బోనస్ అందిస్తున్న మేనేజర్ కూండ్రపు శేషు

**రాంబిల్లి జనవరి 10 ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో హెరిటేజ్ డెయిరీ పాలు సరఫరా చేస్తున్న రైతులకు శనివారం సంక్రాంతి బోనస్ రూ 1. 55 లక్షలు డెయిరీ మేనేజర్ కూండ్రపు శేషు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ ఆడ దూడలు పుట్టేందుకు 50 శాతం రాయితీపై కృత్రిమ గర్భధారణ చేస్తున్నామన్నారు, డెయిరీ అందించే పథకాలను రైతులకు వివరించారు, హెరిటేజ్ డెయిరీ లో సభ్యత్వం ఉన్న పాడి రైతులకు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే రెండు లక్షల రూపాయలు సహజంగా మృతి చెందిన వారికి 50వేల రూపాయలు బీమా అందిస్తున్నామన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మీనరసింహరాజు, సత్తిబాబు, శంకర్, రామకృష్ణ రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య..

**ఎలమంచిలి,జనవరి 10, ప్రభాతవార్త:**



పట్టణములోని అనారోగ్య సమస్యలతో ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని ఎర్రవరం పరిధిలోని కోర్టు రోడ్డు సమీపంలో మేడిశెట్టి రాధిక (40) భర్త ఇద్దరు ఆడపిల్లలతో కలిసి నివాసముంటున్నారు. మేడిశెట్టి రాధిక ఎనిమిది సంవత్సరాలుగా రమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ విశాఖపట్నంలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. భర్త తెచ్చే జీతంతో కుటుంబ పోషణ తో పాటు తన ఆరోగ్య కి సంబంధించిన సమస్యలకు ఖర్చు చేస్తుండటంతో తీవ్ర మానసిక వేదన గురవుతూ ఉండేదని తెలిపారు. ఇది ఎలా ఉండగా శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి 5:00 సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పు పెట్టుకుని మృతి చెందినట్లు మృతురాలు తండ్రి మేడిశెట్టి బాబురావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. మృతి పై తమకు ఎలాంటి సందేహము లేదని అనారోగ్య సమస్యతోటే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతురాలు బంధువులు తెలిపినట్లు రూరల్ ఎస్సై సావిత్రి తెలిపారు. శవ పంచినామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అన్న సమారాధనకు స్టీల్ కంచాలు సామాగ్రి వితరణ

**ఎస్ రాయవరం జనవరి 10 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం పినపాత్రుని సత్యనారాయణ కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో సుమారు 200 స్టీల్ కంచాలను అన్న సమారాధనకు లో ఉపయోగించుటకు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రవర్తి సత్యనారాయణ కుటుంబ సభ్యులను శ్రీ వైభ వెంకటేశ్వర స్వామివారు ఎల్లవేళలా కాశి కాపాడాలని ఆయురారోగ్యా ఐశ్వర్యం ఇవ్వాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలను వేధించి నా... గంజాయి వికరించి నా.. కఠిన చర్యలు.... రూరల్ ఎస్సై ఉపేంద్ర..

**ఎలమంచిలి, జనవరి 10, ప్రభాతవార్త:**




రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలంలోని ఎక్కడైనా ఎవరైనా మహిళలను వేధింపులకు గురిచేసినట్లు, గంజాయిని సేవించడం, విక్రయించడం వంటి కార్యక్రమాలు చూసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 9014425743, 9440796104, లేదా డైల్ 122 కి వెంటనే సమాచారం అవ్వాలని ప్రతి గ్రామంలోనూ రూరల్ ఎస్సై ఉపేంద్ర ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గ్రామాలలో యువకులకు , గ్రామస్తులకు కరపత్రాలు ద్వారా వివరిస్తున్నారు. గ్రామాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన, మాదకద్రవ్యాలు విక్రయించిన వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నారాయణ స్మరణతో ప్రతి గ్రామంలో మేలుకొలుపులు

**ఎలమంచిలి, జనవరి 10, ప్రభాతవార్త**





సంక్రమాణం నెల రోజులు పూర్వపు రోజులు గుర్తు చేసుకుంటూ పల్లెల్లో మేలుకొలుపులు, వందల సంఖ్యలో భక్తులు తెల్లవారి నాలుగు గంటల నుండి దేవాలయంలో రెండు మేలుకొలుపులు పాటలు పాడి దేవుని మేలుకొలుపుచూ గ్రామాల్లో నగర సంకీర్తనగా గడపగడపకు హరినామ సంకీర్తన చెప్పుకుంటూ ప్రజల్ని మేలుకొల్పడం వంటి కార్యక్రమాలు గతంలో జరిగేవని తిరిగి పల్లెల్లోనూ పట్టణాల్లోనూ కూడా జరిగే మేలుకొలుపులు మళ్లీ గ్రామాలకు తిరిగి వచ్చాయని పెద్దలు చాలా ఆనందిస్తున్నారు. సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో దేవాలయ కేంద్రంగా ఆగిపోయిన దీపారాధన, భజనలు, సామూహిక ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సంక్రాంతిని కూడా గుర్తు చేస్తూ మేలుకొలుపులు నెలగంట రోజు నుండి ప్రారంభించమని ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఇంటి నుండి ఒకరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా మేలుకొలుపులు నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో 12వ తేదీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మేలుకొలుపు సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఈ సమ్మేళనాలకు స్వామీజీలు, ఆర్ఎస్ఎస్ వక్తలు, హిందూ పెద్దలు హాజరవుతున్నారు

## ఉషోదయ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు

**చోడవరం, జనవరి 11, ప్రభాతవార్త**



చోడవరంలో గల ఉషోదయ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతిని పురస్కరించుకొని ఉషోదయ యాజమాన్యం, విద్యార్థులు శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాశాల ప్రాంగణాన్ని విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేసి, గొబ్బెమ్మలతో కళాశాల ఆవరణను పండుగ వాతావరణంలోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ పండుగ వైభవాన్ని ప్రతిబింబించారు. కళాశాల ప్రాంగణం మామిడి తోరణాలు, రంగురంగుల ముగ్గులతో ప్రత్యేక ఆకర్షణగా మారింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంక్రాంతి పాటలు, నృత్యాలు, హారతులు,భోగి మంటలు వేసి పాత సామాగ్రిని ఆహుతి చేస్తూ, కొత్త వెలుగులకు స్వాగతం పలికారు. మహిళా విద్యార్థులు రూపొందించిన ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను గుర్తు చేస్తాయని, విద్యార్థుల్లో ఐక్యత, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కలగడం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల డీన్ ఎస్వీ వాసు, ఉషోదయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు, ఉషోదయ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి ఎస్ ఎస్ అప్పారావు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.పండుగ అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## కొప్పలవెలమలు అభివృద్ధికి కార్యాచరణ

**చోడవరం జనవరి 11, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా కొప్పల వెలమ సంఘ సమావేశం శనివారం చోడవరంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షుడు రంగోలి రాంబాబు మాస్టారు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కొప్పుల వెలమల అభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు తయారు చేసుకోవాలి అలాగే కొప్పల వెలమలు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో యడ్ల దత్తాత్రేయ "కోశాధికారి"పోతల అప్పలనాయుడు చోడవరం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్. "సిరిపురపు గౌరీ వెంకట సత్య త్రినాథ్, సంఘం నాయకులు గూనూరు పెద అచ్చిబాబు, తమరాన దాసు, రావికమతం ఎంపీపీ పైలా రాజు, రుత్తల రాము, ఆర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## మండల వైయస్సార్ యువత అధ్యక్షుడిగా "సింహాద్రి "

**ఎస్. రాయవరం, ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలం వైయస్సార్ యువత విభాగానికి సంబంధించి తిమ్మాపురం శివారు కోనవాణి పాలెం గ్రామానికి చెందిన వియ్యపు సింహాచలం లను మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఆదేశాల మేరకు నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకం పట్ల సింహాద్రి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో పాటు పలువురు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ong-6_ong-6.qxd 1/10/2026 10:39 PM Page 1






## నవజాత శిశువులకు కృష్ణకుమారి ఉన్ని దుస్తులు పంపిణీ

**అరకులోయ, జనవరి 10, ప్రభాతవార్త**



అరకులోయ ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువులు కు శనివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె కృష్ణకుమారి ఉన్ని దుస్తులను పంపిణీ చేశారు. ప్రస్తుతం చలి తీవ్రత విపరీతంగా ఉండడంతో ఆసుపత్రిలో పురుడు పోసుకున్న చిన్నారులు, నవజాత శిశువులు కు కృష్ణకుమారి తన సేవా కార్యక్రమంలో భాగంగా ఉన్ని దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ నియోజకవర్గ పరిధిలో గత కొద్దిరోజులుగా సింగల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో చిన్నారులు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో ఉన్న నవజాత శిశువులు కు ఉన్ని దుస్తులను పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను ప్రజల సహాయ సహకారాలతో చేపడతానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమిషన్లు అందక రేషన్ డీలర్ల ఆవేదన...

- నాలుగు నెలలుగా కమిషన్ అందక సతమతమవుతున్న అల్లూరి రేషన్ డీలర్లు.

**గూడెం కొత్తవీధి జనవరి 10, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వానికి నిబద్ధంగా సేవలందిస్తున్నప్పటికీ, గత నాలుగు నెలలుగా కమిషన్ సొమ్ము అందక కుటుంబ పోషణ కూడా కష్టంగా మారిందని డీలర్లు వాపోతున్నారు. సంక్రాంతి పండగ దగ్గరపడుతున్నా ఇప్పటికీ కమిషన్ వ్యవస్థ కొలిక్కి రాకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందనివారు అంటున్నారు. ప్రజలకు ప్రతి నెలా రేషన్ సరఫరా నిరంతరం కొనసాగిస్తున్నామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్క రోజు విరామం లేకుండా సేవలందిస్తున్నామని డీలర్లు చెబుతున్నారు. అలాంటి తమకు పండగ వేళ జీతాల్లేక పస్తులు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్లూరి జిల్లాలో సుమారు రెండు వేలకుపైగా రేషన్ డీలర్లు ఉండగా, అందరూ ఇదే సమస్యతో సతమతమవుతున్నారు. ఇది ఇలా ఉండగా, ఒకవైపు నాలుగు నెలలుగా రేషన్ కమిషన్ అందకపోవడం, మరోవైపు గత 12 ఏళ్లుగా మిడ్‌డే మిల్స్, ఐసిడిఎస్ కమిషన్లు చెల్లించకపోవడం వల్ల డీలర్లు తీవ్ర మనోవేదనకు లోనవుతున్నారు. అప్పులు చేసి దుకాణాలు నడుపుతున్నామని, బ్యాంకులు, వడ్డీ వ్యాపారుల ఒత్తిడితో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. సివిల్ సప్లై అధికారుల నిర్లక్ష్యమో, పాలనా లోపమో తెలియక ఆశగా జీతాల కోసం ఎదురు చూస్తున్నామని డీలర్లు తెలిపారు. కనీసం పండగకు ముందైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ కమిషన్లు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. డీలర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు.

## తాగునీటి కొరత నివారణకు ముందుకొచ్చిన అగపే లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్

**అడ్డతీగల జనవరి 10 ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం మిట్లపాలెం గ్రామంలో నెలకొన్న తాగునీటి కొరత సమస్యను గుర్తించిన రాజమండ్రికి చెందిన రేవరెండ్ అరవింద్, అగపే లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్ డైరెక్టర్, స్వచ్ఛందంగా స్పందించారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తన స్వంత ఖర్చులతో ఒక బోరు వేయించి, శుక్రవారం దాన్ని అధికారికంగా ప్రారంభించారు.గ్రామంలో చాలాకాలంగా తాగునీటి కొరత తీవ్రంగా ఉండటంతో మహిళలు, వృద్ధులు రోజువారీ అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో రేవరెండ్ అరవింద్ తీసుకున్న చొరవ గ్రామస్తులకు ఊరట కలిగించింది. నూతనంగా ఏర్పాటు చేసిన బోరు ద్వారా తాగునీటి సమస్య గణనీయంగా తగ్గుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మా సమస్యను స్వయంగా తెలుసుకుని పరిష్కారం చూపిన అగపే లవ్ అండ్ కేర్ మినిస్ట్రీస్‌కు కృతజ్ఞతలు. ఈ బోరు వల్ల మా రోజువారీ జీవితం సులభమవుతుంది అని తెలిపారు.

## స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యం..

- రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వి. గంగులయ్య

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త**



స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపే లక్ష్యం జనసేన పార్టీ శ్రేణులు పని చేసే విధంగా చూడాలని అరకు పార్లమెంట్ జనసేన అధ్యక్షులు, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వి. గంగులయ్య రాజవొమ్మంగి మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోదిరెడ్డి త్రిమూర్తులుకు సూచించారు. శనివారం పిఠాపురంలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొని వెళుతూ రాజవొమ్మంగిలో ఆగారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త తో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో కూటమి పొత్తులో జనసేన పార్టీకి కేటాయింపు స్థానాల్లో పార్టీ సభ్యత్వం కలిగి గెలిచే అభ్యర్థులకు సీట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పార్టీలో మార్పులు మార్చి నెలలో ఉంటాయన్నారు. పోలవరం కొత్త జిల్లా ఏర్పాటులో జిల్లా స్థాయి కమిటీలపై పైవిధంగా స్పందించారు. జనసేన పార్టీలో సమస్యలు ఉంటే రంపచోడవరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి, మండల అధ్యక్షులు దృష్టికి తీసుకొని వెళ్ళాలన్నారు. తదుపరి కొయ్యూరు మండలంలో పార్టీ శ్రేణులను కలిసారు.

## జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ శ్రీనివాసరావు హెచ్చరిక

**కొయ్యూరు, జనవరి 10, ప్రభాతవార్త**



సంక్రాంతి పేరుతో, సాంప్రదాయ సాకుతో గ్రామాల్లో కోడి పందాలు, ఇతర జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. జూదాలు, కోడి పందాలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా, ప్రత్య క్షంగా గాని పరోక్షంగా గాని సహకారించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పందాలు, జూదాలు నిర్వహణ వలన కలిగే అనర్ధాలను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని అందరూ జూదాలకు దూరంగా ఉండాలన్నారు. చక్కగా సంక్రాంతి పండుగ నిర్వహించుకుని, పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా విశ్వ హిందీ దివస్

**కొయ్యూరు జనవరి 10 ప్రభాతవార్త**



మండలంలోని మర్రిపాలెం డిగ్రీ కళాశాలలో విశ్వ హిందీ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. సుధ హిందీ భాష ప్రాచీనత, భవిష్యత్ అవకాశాలను వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.వి.కె.టి. మహాలక్ష్మి విద్యార్థులు అన్ని భారతీయ భాషలకు సమాన గౌరవం ఇవ్వాలని,హిందీ ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. హిందీ లెక్చరర్ ఎస్. సౌమిత్రి హిందీ భాష ప్రాధాన్యం, జాతీయ ఐక్యతలో దాని పాత్ర, విద్యార్థుల్లో హిందీపై ఆసక్తి పెంపొందించడం వంటి అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# చంద్రబాబు సారథ్యంలో విద్యుత్ విప్లవం

*: దేశంలోనే తొలిసారి ఛార్జీల తగ్గింపు*

*: రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్*

**పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త:**



విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. పాడేరు కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టి ప్రజలకు ఊరటనిచ్చే విధంగా సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగి సుమారు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై పడిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వేల కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ప్రజలపై ఒక్క రూపాయి భారం కూడా పడనీయకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రూడౌన్ అమలుతో యూనిట్‌కు 13 పైసలు విద్యుత్ ధర తగ్గిందని, అక్వా రైతులకు యూనిట్ ధరను రూ.1.50కి తగ్గించి భారీ ఊరట కల్పించిందన్నారు. అలాగే తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తూ ఖర్చులు తగ్గిస్తున్నామని, సోలార్-పవన విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తూ పునరుత్పాదక శక్తి విస్తరణే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల మాజీ అధ్యక్షులు బుజ్జి బాబు, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, మాజీ క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, బూత్ ఇంచార్జి రవీంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## వలస వెళ్లిన కూలీ అనుమానాస్పద మృతి..!

- పోలీసులను ఆశ్రయించిన బాధిత కుటుంబీకులు

**కొయ్యూరు జనవరి 10 ప్రభాతవార్త**



పొట్టకూటికై వలస వెళ్లిన ఓ రోజుకూలి తిరుగు ప్రయాణంలో అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన ఇది. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కొమ్మిక పంచాయతీ, కొప్పుకొండ గ్రామానికి చెందిన బంటు పొలు (32) గత నెల రోజుల క్రితం చెరుకునరకు పని నిమిత్తం తిరుపతి దగ్గరలోని ఓ ప్రాంతానికి వలస వెళ్లి, పండగకని స్వగ్రామానికి తిరిగి వచ్చే క్రమంలో గూడూరు రైల్వే స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా మృతి చెందినట్లు తెలుస్తోంది. బాధితుని భార్య బంటు సావిత్రి మాట్లాడుతూ తన భర్తతో పాటు గ్రామానికి చెందిన కూడా కృష్ణారావు మండలంలోని ఆడాకుల పంచాయతీ, బి కొత్తూరు కు చెందిన కుడుముల రవణ మధ్యవర్తిత్వంలో కోటనందూరు మండలానికి చెందిన నానాజీ అనే మేస్త్రి సమక్షంలో వలస వెళ్లారని తెలిపింది. వలస వెళ్ళిన రోజు నుండి తన భర్త తనతో రోజు ఫోన్లో మాట్లాడేవాడని, ఈ గురువారం ఇంటికి ముగ్గురము తిరుగు ప్రయాణమయ్యామని, రైలు కూడా ఎక్కామని ఫోన్ చేసి చెప్పాడని, అయితే గురువారం సాయంత్రం తన భర్త ఫోను స్విచ్ ఆఫ్ అయిందని తెలిపింది. మరుసటి రోజు గ్రామానికి చెందిన కూడా కృష్ణారావు గ్రామానికి రావడంతో తాను వెళ్లి అడగ్గా , పొంతనలేని సమాధానాలు చెప్పాడని ఆరోపించుతూ పోలీసులను ఆశ్రయించింది. అయితే గూడూరు నుంచి పోలీసులు ద్వారా వచ్చిన మృతదేహ ఫోటో తన భర్తదేనని తను గుర్తించానని, తన భర్త మృతిపై తనకు అనుమానాలు ఉన్నాయని, విచారణ జరిపి నిందితులను గుర్తించాలని ఆమె గూడూరు పోలీసులను కుటుంబ సభ్యులతో సహా ఆశ్రయించింది. కాగా బంటు పొలు మృతికి కారణమేమై ఉంటుందని పలువురు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు

## ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**అరకులోయ, జనవరి 10, ప్రభాతవార్త**



ఏపీఎస్ ఆర్టీసీ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అన్ కాల్ డ్రైవర్లు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ శనివారం ఏపీఎస్ ఆర్టీసీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో విజయనగరం జోనల్ చైర్మన్ సివేరి దొన్ను దొర కి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తులసీరామ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు కలసి వినతి పత్రం అందజేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు . సంస్థ నందు రిటైర్ అయిన ఉద్యోగుల స్థానంలో ప్రస్తుతం పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హెయిర్ బస్ అండ్ కాల్ డ్రైవర్లను వారి సీనియార్టీ ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలన్నారు. సంస్థ నందు ప్రస్తుతం ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ టైపిస్టులకు అతి తక్కువ వేతనం 11 786 చెల్లించడం జరుగుతుందని, వీరికి కనీస వేతనం 25 వేల రూపాయలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ వేతనంతో కూడిన అన్ని ప్రభుత్వ సేవలు వర్తింపు చేయాలని, అలాగే మహిళా ఉద్యోగులకు మెటర్నిటీ లీవులు 180 రోజులు అమలు చేయాలన్నారు. డిపో గ్యారేజీలు మరియు ఇతర విభాగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ లేబర్ డిపార్ట్మెంట్ జారీచేసిన సెలవులు వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారేజీ లో యేడాది పూర్తిచేసిన శ్రామికులకు సెమీ స్కిల్డ్ అమలు చేయాలన్న తదితర డిమాండ్లతో చైర్మన్‌కి వినతి పత్రం అందజేశారు.

## నామినేటెడ్ నాయకులకు ఘన సన్మానం

**కొయ్యూరు, జనవరి 10 ప్రభాతవార్త**



ఇటీవల పలు నామినేటెడ్ పదవులు పొందిన నేతలను శనివారం కొయ్యూరులో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కూటమి పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులను ఇచ్చిన ఘనత పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దేనని సన్మాన గ్రహీతలు చింతపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిలో ఊర్మిళ. డైరెక్టర్లు రాజేశ్వరి. కె వరలక్ష్మి. బండారు సాంబమూర్తి. తోకల దేవి. చింతపల్లి మండలానికి చెందిన డైరెక్టర్లు చెన్నకేశవ నాయుడు, సేవ ఈశ్వరమ్మ, బేతాళుడు. అలాగే కొయ్యూరు మండల కోపరేటివ్ చైర్మన్ సుమర్ల సాంబశివ, డైరెక్టర్లు కూనిశెట్టి జోగారావు. బిజెపి పార్టీకి చెందిన డైరెక్టర్ రేమెల చంద్రరావు, అలాగే చింతపల్లి కోఆపరేటివ్ చైర్మన్ అబ్బాయి నాయుడు అభిప్రాయపడ్డారు. మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు ఆధ్వర్యంలో రాజేంద్రపాలెం సర్పంచ్ పేట సింహాచలం. బిజెపి నాయకులు మేడిపోయిన చక్రరావు చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి చింతపల్లి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, గాం రామాదేవి, కీర్తి కుమార్, జోగేంద్ర, మాజీ సర్పంచ్ లోతా రాజబాబు, కూనిశెట్టి చంద్రరావు గాలి దేవుడు. కార్యకర్తలు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యుత్ సేవలు మెరుగుదలకు చర్యలు: ఇఇ వెంకటరమణ

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త**



పోలవరం నూతన జిల్లా కేంద్రమైన రంపచోడవరం లోఓల్టేజ్ సమస్య రాకుండా అంతరాయం లేని విద్యుత్ సేవలకు మెరుగుదలకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రంపచోడవరం ఇఇ వెంకటరమణ తెలిపారు. శనివారం ప్రభాతవార్తతో అయన మాట్లాడుతూ రంపచోడవరం కేంద్రంలో 6,250 విద్యుత్ సర్వీసులు కొనసాగుతున్నాయని అన్నారు. రంపచోడవరం జిల్లా కేంద్రం 5 కి.మీ. పరిధిలో విస్తరించి ఉందన్నారు. 63 ట్రాన్స్ పార్మర్లు ఉన్నాయన్నారు. జిల్లా కేంద్రం కావడంతో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశం ఉందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై జనతా వారధి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి

**అడ్డతీగల. జనవరి 10. ప్రభాతవార్త**



శనివారం రంపచోడవరం పోలవరం జిల్లా ప్రజా సమస్యల పరిస్కారం ఈ నెల 12 న రంపచోడవరం ఐటీడీఏ ఆవరణలో ప్రజా అర్జీలు స్వీకరిస్తాం అని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఈరోజు స్వప్న కుమారి పేర్కొన్నారు, శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు, ఆమె మాట్లాడుతూ బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సూచనలు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పిర్యాదులు, అర్జీలు స్వీకరించి సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు అందించి సమస్య పరిస్కారం కోసం జనతా వారధి కార్యక్రమం బీజేపీ పార్టీ నిర్వహిస్తుందని అన్నారు, కావున ఈ సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ఆవరణలో నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమం లో ప్రజలు అర్జీలు అందించి తమ సమస్య పరిష్కరించుకోవాలని పిలుపు నిచ్చారు, కావున సోమవారం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

## కూటమి నాయకులు పబ్లిసిటీ ఎక్కువ..పని తక్కువ..!

- *కూటమి ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకత*
- *మళ్లీ వచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం*
- *జగనన్న ప్రభుత్వంలో కార్యకర్తలకే పెద్ద పీట!*
- *పాడేరు ఎమ్మెల్యే,అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు*

**పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త**



పాడేరు శాసన సభ్యులు వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్యక్షతన పాడేరు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి పార్టీ సంస్థగత నిర్మాణ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న, ఎంపీ ఖీడా"గుమ్మ తనూజ రాణి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అరకు పార్లిమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ అరకు శాసన సభ్యులు రేగం మత్యలింగం జిల్లా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర అరకు మాజీ శాసన సభ్యులు చెట్టి పాల్గుణ, పాడేరు మాజీ శాసన సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి , మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు పాడేరు, అరకు నియోజకవర్గాల పరిశీలకులు ఏడువాక సత్యారావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కార్యకర్తకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని ఒక మంచి ఆలోచనతో నిర్దేశం చేస్తూ ముందుకు సాగుతున్నారు, పార్టీకి క్రియాశీలకం కార్యకర్తలే బలం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు,అందుకు అందరుకూడా మండలం నుండి మొదలుకుని పంచాయితీ గ్రామ స్థాయి వరకు గ్రామ కమిటీలు వేసుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్లీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు మొత్తం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని అన్నారు, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డి కి ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి సిద్ధం అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మరియు జిల్లా వివిధ అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీలు జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఎస్టీ కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జిరెడ్డికి క్యాబినెట్ హోదా

- సంబరాలు జరుపుకుంటున్న ఆదివాసీలు

**రంపచోడవరం జనవరి 10 ప్రభాతవార్త**



పోలవరం జిల్లా రంపచోడవరం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి కి అధికారికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ ర్యాంక్ మంజూరు చేసిన సందర్భంగా డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకులు, కూటమి నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి అంబేద్కర్ సెంటర్ వద్ద బాణాసంచా కాల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. అనంతరం ఆదివాసీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు అందరూ కలిసి చైర్మన్ నివాసానికి చేరుకుని శాలువాలతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సుదీర్ఘకాలంగా ఆదివాసీ సమాజం ఎదురుచూస్తున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం సోల్ల బొజ్జి రెడ్డి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ బాధ్యతలను కేబినెట్ హోదాతో ప్రకటించడంతో ఆదివాసీలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించిన ఎస్టీ కమిషన్ చైర్మన్

**రంపచోడవరం జనవరి 10 ప్రభాతవార్త**



రంపచోడవరం మండలంలో భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షులు ముర్ల బాలురెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. పోలవరం జిల్లాలోని 12 మండలాల క్రికెట్ జట్లతో ఈ టోర్నమెంటును ప్రారంభించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని అందరూ కలిసిమెలిసి సోదరా భావంతో పోటీలు నిర్వహించుకోవాలని అన్నారు. యువత క్రీడల ద్వారా దేశ గౌరవాన్ని మరింత పెంచాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త**



పాడేరు విజ్ఞాన భారతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ విద్యా కేంద్రం సహ్ సైక్సినిక్ ప్రముఖ్ డి.రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. మాతృ మూర్తులకు రంగవల్లి నిర్వహించి ఫస్ట్ వచ్చిన వారికి బహుమతులు అందజేసారు. ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భోగిమంటలు, విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. 6అనుండి 9వ తరగతి విద్యార్థులకు వాలీబాల్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చివరగా దింసా నృత్యం తల్లి దండ్రులు ఉపాధ్యా యులు విద్యార్థులు పాఠశాల ప్రధానాచార్య ఎ.వై ఆచారి పేర్కొన్నారు.





## పోస్టర్ విడుదల చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి ప్యాన్స్

**పాడేరు, జనవరి 10, ప్రభాతవార్త:**



మెగాస్టార్ చిరంజీవి ప్యాన్స్ మన శివశంకర్ వరప్రసాద్ చిత్రం క్యాలెండర్ ను చిరంజీవి ఫ్యాన్స్ ఆద్యరంలో శనివారం విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి ఫ్యాన్స్ ప్రెసిడెంట్ డి.జగన్ స్టేట్ వైడ్ కరస్పాండెంట్ ఎస్. రాజు,ఎం.మోహన్ బాబురావు, వెంకట్ శ్రీను, కిరణ్,ఖాళీ ప్రసాద్,అప్పలరాజు అభిమానులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా "సీరం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్న సీరం నరసింహమూర్తిని నియమిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నుంచి ఉత్తర్వులు అందాయి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీరం నరసింహమూర్తి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఒక సామాన్యుడిగా ఉన్న తనను మండల పార్టీ అధ్యక్షుడిగా, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా పార్టీ అధ్యక్షులు ,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో నియమించిన రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఎటువంటి బాధ్యతను అప్ప చెప్పిందో ఆ విధంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని చెప్పారు. తనకు జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎంపిక చేయడం పట్ల రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, శాసన మండల ప్రతిపక్ష నేత మాజీమంత్రి బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర పార్టీ కోఆర్డినేటర్ ,మాజీ మంత్రి కురసాల కన్నబాబు ,మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, మాజీ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు ,పార్టీ రాష్ట్ర నాయకులు శోభ హైమావతి, ఫైలా శ్రీనివాస్, బొడ్డేడ ప్రసాద్ లతోపాటు చిక్కాల రామారావు లకు నియోజకవర్గ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మూడేళ్లకే రహదారిపై గోతులు

**రాంబిల్లి జనవరి 10 ప్రభాతవార్త**





నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఎలమంచిలి గాజువాక రహదారిలో మూడేళ్ల క్రితం నిర్మించిన బీటీ (తారు) పలుచోట్ల లేచిపోయింది, కొన్నిచోట్ల గోతులు ఏర్పడ్డాయి, దీంతో వాహన చోదకులు భయంతో రాకపోకలు సాగిస్తున్నారు, కొత్తూరు పై వంతెన నుంచి పంచదార్ల వరకు సుమారు 5 కిలోమీటర్లు దూరం 2022లో రూ 3.5 కోట్లతో బీటీ నిర్మించారు, ఈ రోడ్డుపై అధిక బరువుతో తిరిగే లారీల కారణంగా పలుచోట్ల బీటీ లేచిపోయి పాత రహదారి కనిపిస్తుంది, కొత్తూరు ఎస్సీ కాలనీ వద్ద ఏర్పడిన గొయ్యి ప్రమాదాలకు తావిస్తుంది, ఈ గొయ్యిను పక్కనే ఉన్న కిరాణా దుకాణం నిర్వహించే వ్యక్తి పిక్కతో పూర్పించారు, అయినా భారీ వాహనాల దాటికి పిక్క లేచిపోయి మరలా గొయ్యి ఏర్పడింది, వాహనాలు వెళ్లేటప్పుడు పిక్కలు ఎగిరి ఇళ్ల వైపు దూసుకొస్తున్నాయని మహిళలు వాపోయారు, ఈ విషయమై ఎలమంచిలి రోడ్డు భవనాల శాఖ సెక్షన్ జె.ఈ సత్యవాణి వద్ద ప్రస్తావించగా ఆ బీటీ రోడ్డు నిర్మించి మూడేళ్ల అయిందని చెప్పారు, దీని అభివృద్ధికి అంచనా వేసి ప్రతిపాదనలు పంపించడంతో 5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఆమె తెలిపారు, టెండరు దశలో ఉంది, త్వరలోనే రహదారి అభివృద్ధి చేసేందుకు పనులు మొదలు పెడతామని ఆమె వివరించారు.

## చోరీ కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు

**గొలుగొండ జనవరి 10, ప్రభాతవార్త**



ఎల్ పురం లో ఉన్న ఇండియన్ బ్యాంకులో ఒక ఖాతాదారని చూపు ఏమార్చి నగదు చోరీ చేసిన కేసులో ఇద్దరు మహిళలు అరెస్టు చేసినట్లు నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ తెలిపారు. కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చోరీ వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది జనవరి ఐదో తేదీన ఇండియన్ బ్యాంకులో నగదు మార్చుకున్న ఖాతాదారున్ని డైవర్షన్ ఏ మార్చి అతని వద్ద నుండి 1, 50, 000 చోరీ గురైందని అన్నారు. ఖాతాదారుడు బ్యాంకు నుండి క్యాష్ తీసుకొని ఇంటికి వెళ్లి చూసుకోనేసరికి నగదు లేదని గుర్తి వెంటనే పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదుతో అనకాపల్లి విశాఖపట్నం కాకినాడ క్రైమ్ పోలీసులు ద్వారా నిందితులను గుర్తించే ప్రయత్నం చేశామన్నారు. పాత నేరస్తులేనని సిసి ఫుటేజ్ ద్వారా గుర్తించిన వివరాలతో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయన్నారు. తాడేపల్లిగూడెం కు చెందిన కుంభం నాగమణి, మోసాన దేవి చోరీకి పాల్పడ్డారని అన్నారు. తులను నేరస్తులను గుర్తించిన అనంతరం క్రైమ్ టీమ్ ద్వారా వెతికించగా శరబన్నపాలెం సమీపంలో వారి సంచరిస్తున్నట్లుగా గుర్తించి మధ్యవర్తులు సమక్షంలో కృష్ణ దేవి పేట ఎస్ఐ వారిని అదుపులోకి తీసుకున్నారన్నారు. విచారించగా 2023,24, 2017 ఇలా మూడు ప్రదేశాల్లో గాజువాక, తాడేపల్లిగూడెం, భద్రాచలం లో పట్టుబడి జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చి మరల నేరాలకు పాల్పడుతున్నారని విచారణలో చేరిందన్నారు. విచారణ అనంతరం చోరీషత్తు రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## పెరాల్సిస్ రోగికి సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

**- సీఎం సహాయనిధితో పలువురికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం - స్పీకర్ అయ్యన్న**

**గొలుగొండ జనవరి 10, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పెరాల్సిస్తో బాధపడుతున్న రోగికి సహాయనిధి చెక్కును స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి సహాయ నిధి నుండి ఎంతోమంది నిరాశ్రయ వైద్యం చేయించుకోలేని రోగులకు సహాయనిధి వరంగా మారిందని తెలిపారు. ఎంతటి రోగాన్ని అయినా జయించే విధంగా ముఖ్యమంత్రి సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. గొలుగొండ మండలం పప్పు శెట్టి పాలెం పంచాయితీ శివారు గ్రామం నర్సింపల్లి చెందిన నిద్ర దేవగన్య గత కొంతకాలంగా పెరాల్సిస్ వచ్చి మంచానికే పరిమితమైంది. కూటమి నాయకులు చొరవతో విషయాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫార్సు చేశారు. ఆమె ఆరోగ్యానికి మెరుగుపడే విధంగా సహాయ నిధి నుండి 43 వేల 183 రూపాయల చెక్కును పక్షవాత రోగి కుమారుడు నిద్ర చిన్న బాబులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షులు అడిగళ్ల అప్పలనాయుడు, పిఏసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, మాజీ యూత్ అధ్యక్షుడు బెల్లపు కొండలరావు, టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు రాయపరెడ్డి నానిబాబులు, కూటమి నాయకులు నర్సిపల్లి సత్యనారాయణ, నిద్ర అప్పలనాయుడు, లగుడు లచ్చన్నాయుడు, మాకిరెడ్డి బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ.!

**నక్కపల్లి,ప్రభాతవార్త**



రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను మండలంలోని గునుపూడి గ్రామంలో పట్టాదారులకు సర్పంచ్ ఐనంపూడి చిన్న పేర్రాజు (బాబు) చేతుల మీదుగా శనివారం సచివాలయంలో అందజేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం ఏ ఒక్కరు కూడా దళారులను ఆశ్రయించొద్దని ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని కోరారు. వీఆర్వో రామకృష్ణ ఉన్నారు.

## వేడుకగా వెంకన్న ఆలయంలో ప్రాకార సేవ

**నక్కపల్లి, ప్రభాతవార్త**





మండలంలోని ఉపమాక క్షేత్రంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున ఆలయంలో ప్రాకార సేవ ఎంతో వేడుకగా జరిగింది. ఆలయ ఆచార వ్యవహారాల మేరకు పల్లకీలో రామానుజులు, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులను అలంకరించి ఆలయ గర్భగుడి చుట్టూ ప్రాకార సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు, వైష్ణవస్వాములు పల్లకీమోస్తూ ప్రాకారసేవను ఆనవాలు ఒంతీ ప్రకారం నిర్వహించారు. ధనుర్మాసం చివరి శనివారం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చారు. స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం అశ్వవాహనంపై స్వామివారి తిరువీధి సేవ ఘనంగా జరిగింది. అనేక మంది భక్తులు మాఢవీధుల్లో స్వామిని దర్శించుకున్నారు. తదు పరి ఆలయంలో తిరుప్పావై పాశుర విన్నపం చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## నియోజకవర్గం వాణిజ్య విభాగపు అధ్యక్షుడిగా "ఎల్లేటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం వాణిజ్య విభాగపు అధ్యక్షుడిగా మాజీ సర్పంచ్ భర్త ,జిల్లా బీసీ నాయకులు ఏల్లేటి సత్యనారాయణ లను జిల్లా పార్టీ అధ్యక్షులు,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచి నియమించినట్లు ఉత్తర్వులు అందాయి. ఆయన నియామకం పట్ల సత్యనారాయణ పార్టీ నాయకులు, శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, మాజీమంత్రి కురసాల కన్నబాబు ,మాజీ విప్ కరణం ధర్మశ్రీ ,మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, బొడ్డేడ ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం.!

**నక్కపల్లి, ప్రభాసవార్త**



మండలంలోని పెద్ద దొడ్డిగల్లు శివారు సీతంపాలెం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ భర్త గొర్ల నాగప్పలరాజు ,ఎంపీటీసీ భర్త గొర్ల గోవిందు ల ఆధ్వర్యంలో యువకులు ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను వారి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. వారు ఇరువురు కలిసి క్రికెట్ ఆడి యువకులను సంతోషపరిచారు. గ్రామీణ యువకులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ఈ పోటీలు ఏర్పాటు చేయడం జరిగిందని అప్పలరాజు, గోవిందు అన్నారు.



## 15 గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో కల్వర్టు కూలిపోతుంది

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి గ్రామం నుండి అడ్డతీగల మండలం డి. భీమవరం గ్రామాలకు వెళ్ళడానికి 2016 సం. ఉపాధిహామీ నిధులు రూ. 6 కోట్లు వ్యయంతో 15. కి. మీ బి. టి రహదారిని వేశారు. ఆ రహదారిలో జడ్డంగి గ్రామ దుర్గాదేవి ఆలయం సమీపంలో మడేరు ఎడమ కాల్వ పై ఉన్న కల్వర్టు కూలిపోతుంది. ఈ రహదారి ఆధారంగా రేవటిపాలెం, చిన్నయ్యపాలెం, జమ్మి చావిడి., కొత్త వెలగలపాలెం, పాత వెలగలపాలెం, దోనేలపాలెం, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం, దొరమామిడి మీదుగా అడ్డతీగల మధ్య రాకపోకలు ఆగిపోతాయి. కల్వర్టును నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌కు సన్మానం

**రాజవొమ్మంగి, జనవరి 10, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలం కొండపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గా 29 సం. విధులను నిర్వహించిన తూపాటి సుబ్బరాజు, దంపతులను శనివారం ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం జరిగింది. రాజవొమ్మంగి సబ్ పోస్టాఫీసు వద్ద జరిగిన కార్యక్రమం సుబ్బరాజు, లక్ష్మీ దంపతులను పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించారు. సర్వీసులో సుబ్బరాజుకు ఏ విధమైన రిమార్కులు లేవని సబ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్ అన్నారు. సబ్ పోస్ట్ మాస్టర్ ప్రభాకర్, పోస్టల్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, సామర్లకోట బ్రాంచ్ యూనియన్ ప్రెసిడెంట్ సురేంద్రనాథ్, కార్యదర్శి వీర్రాజు, మెయిల్ వాచర్ స్వామీజీ, రిటైర్డ్ మెయిల్ వాచర్ భద్రరావు, యూనియన్ సభ్యులు సీతారామరాజు, రమణ, అప్పలకొండ ఆనంద్, రామస్వామి, ప్రవీణ్, అప్పారావు, తోటి సిబ్బంది హాజరయ్యారు

## గురుకుల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





సంక్రాంతి సందర్భంగా నక్కపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో విద్యార్థులు, అధ్యాపకులు అట్టహాసంగా శనివారం సంబరాలు నిర్వహించారు. కళాశాలంతా ముగ్గులతో రంగురంగులుగా తీర్చిదిద్దారు. ప్రిన్సిపాల్ ఉషారాణి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు .ముగ్గురు పోటీలో విజేతలుగా ఉన్న వారికి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు సువర్ణతో పాటు పలువురు ఉన్నారు.



## పాడేరుశ్రీ శ్రీ శ్రీ మో కొండమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ వరుదు కల్యాణి.ఎమ్మెల్యేలు

**పాడేరు,జనవరి10, ప్రభాతవార్త:**





ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్యప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మో కొండమ్మ తల్లి అమ్మవారిని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి,అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం, జెడ్పీ చైర్పర్సన్ జల్లి సుభద్ర వైసిపి అరకు పార్లిమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్,అరకు,పాడేరు నియోజక వర్గాల పరిశీలకులు ఏరువాక సత్యప్రసాద్ శనివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణికి,అరకు ఎమ్మెల్యే మత్యలింగంకు పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్మన్ విశ్వేశ్వరరాజు,ప్రధాన కార్యదర్శి కిల్లుకోటిబాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి వారిపేరిత ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్సీ కల్యాణికి ఆలయ చైర్మన్, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వై సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఆసరాడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- టోర్నమెంట్‌లో పాల్గొన్న జీ.కే వీధి ఎస్సై కే సురేష్**

**గూడెం కొత్తవీధి,జనవరి 10, ప్రభాతవార్త**



మండలంలోని రింతాడ పంచాయతీ, అసరాడ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా దివంగత ఉపాధ్యాయుడు కంకిపాటి యువశేఖర్, దేశగిరి మత్యరాజుల(కీర్తిశేషులు) జ్ఞాపకార్థంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ ఈరోజు ప్రారంభమైంది. విజేతలకు మొదటి బహుమతిగా 25,000, రెండవ బహుమతిగా 15,000 లతో టోర్నమెంట్ ను గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా గిరి యువత క్రికెట్ టోర్నమెంట్ పేరుతో క్రికెట్ క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం లభిస్తుందని ఆయన అభినందించారు. క్రీడాకారులు అతి ఉత్సాహం ప్రదర్శించి చిన్నపాటి తగాదాలకు దిగకుండా టోర్నీ దిగ్విజయంగా విజయవంతం చేయాలని క్రీడాకారులకు అనేక సూచనలు చేస్తూ అన్ని టీమ్లకు ఆల్ ద బెస్ట్ అని చెప్పారు.మొదటగా దేవరపల్లి సంకాడ కొత్తూరు జట్లు తలపడగా సంకాడ కొత్తూరు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ ఎస్.భాను ప్రకాశ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మ జ్ఞాపకార్థంగా విద్యా సామగ్రి పంపిణీ

**గూడెం కొత్తవీధి,జనవరి 10, ప్రభాతవార్త**



మండలంలోని కుంకుంపూడి గ్రామంలో దివంగత పసుపులేటి నూకాలమ్మ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పేద,ప్రతిభావంతులైన విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సేవా కార్యక్రమాలు విద్యపై ఆసక్తిని పెంచుతాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన రైతు మహిళా సంక్షేమ సంఘం సభ్యులు ముక్కలి రాములమ్మ, సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో

**- చిన్నారుల భవిష్యత్తు కోసం పోస్టల్ శాఖలో సుకన్య సమృద్ధి ఖాతాలు**

**చింతూరు జనవరి 10 ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన భేటీ బచావ్, బేటి పడావ్ కార్యక్రమానికి పోస్టల్ శాఖ వెన్నుదున్నుగా నిలుస్తుంది. పోస్టల్ శాఖలో సుకన్య సమృద్ధి ఖాతాలను తెరిచి ఆ ఖాతాలో పుట్టిన ప్రతి ఆడ బిడ్డ 10 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి నెలకు ..1000 చొప్పున 15 సంవత్సరాల పాటు ఆ ఖాతాలో రూ 180000/సొమ్ములను జమా చేస్తే వారికి మెచ్యూరిటీ సమయంలో రూ 5, 54,613 రూపాయలు లభించనున్నాయి. రూ 250 రూపాయలతో ఈ ఖాతాలను ఏదేని పోస్టల్ శాఖ కార్యాలయంలో ఖాతా తెరవచ్చు. పథకానికి సంబంధించి ఏ అంశం గురించి అయినా తెలుసుకోవాలి అంటే సంబంధిత పోస్టల్ అధికారులను సంప్రదించవచ్చు. చింతూరు కు చెందిన జకె సిటీ చైర్మన్, చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో 4 మండలాల్లో సుమారు 4వేల ఖాతాలను స్వచ్ఛందంగా తెరవడానికి ఆయన ముందుకు వచ్చారు. శనివారం నాడు ఆయన క్యాంపు కార్యాలయంలో 111 ఖాతాలను ఆయన చేతుల మీదుగా తెరిచారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సబ్ డివిజన్ అధికారి ఎస్కె అబ్దుల్, మెయిల్ ఓవర్ సీర్ బి కృష్ణ, వారి సిబ్బంది జి.కృష్ణార్జునరావు, అల్లి శ్రీనివాస్, సాబీర్, జయరాజు, కృష్ణ మోహన్, హరినాథ్, మనీష్, ఏసోబు, శ్రీలత, త్రిష తదితరులు పాల్గొన్నారు.

## 30 ఏళ్ళు తరువాత కలిసిన పూర్వ విద్యార్థులు

**అడ్డతీగల, జనవరి 10, ప్రభాతవార్త**



అడ్డతీగల మండల కేంద్రంలో ఏ. పి. గిరిజన సంక్షేమ గురుకుల బాలురు ఆశ్రమోన్నత పాఠశాలలో 1994..95 సం.లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు శనివారం పైడిపుట్ట గ్రామంలో కలుసుకొన్నారు. అప్పుడు 90 విద్యార్థులు పదో తరగతి కలిసి చదువుకొన్నారు. వారిలో 45 మంది వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఉపాధ్యాయులు, రెవిన్యూ, పోలీసులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగాల్లో ఉన్నారు. చిన్ననాటి ముచ్చట్లుతో రోజంతా గడిపారు. విందు అనంతరం పూర్వ విద్యార్థులు సంక్షేమ నిధి ఏర్పాటుపై చర్చించారు. ఏ. నాగరాజు,చెక్కా బాలురెడ్డి, చోడి శ్రీనివాస్, కోసు రామకృష్ణదొర, లోతా ధర్మరాజు,ఎస్. నాగప్రసాద్. బి. విజయబాబు,పి సూర్యనారాయణ,విద్యార్థులు అంతా పాల్గొన్నారు.

## వేరు వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు మృతి.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త )**



మండలంలోని ఉపమాక, ఉద్దండ పురం జాతీయ రహదారిలో శుక్ర, శనివారం రాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇరువురు మృతి చెందారు. ఉద్దండ పురం వద్ద తుని నుంచి విశాఖ వైపు ఉన్న మొక్కలకు శనివారం ఉదయం నీరు పెడుతుండగా అదే రహదారిలో వస్తున్న వ్యాను నీరు పెడుతున్న లారీని ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీర్జాపూర్ కు చెందిన సురేంద్ర (37) వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడ మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే సీఐ జూరెడ్డి మురళి సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితులను అడిగి తెలుసుకుని వ్యాన్లు లో చిక్కుబడి ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. ఇది ఇలా ఉండగా ఉపమాక జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి నక్కపల్లి శివారు అప్పల పాయకరావుపేట గ్రామానికి చెందిన షేక్ గౌస్ (40 )రోడ్డు దాటుతుండగా తుని నుంచి విశాఖ వైపు వెళుతున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టింది గౌస్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన వ్యక్తిని సంఘటన విషయం తెలిసిన వెంటనే సిఐ అక్కడికి చేరుకొని నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో కాకినాడ తరలించారు. శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు బంధువులు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సిఐ జూ రెడ్డి మురళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ధవళ లక్ష్మణరావుకు ఘన సత్కారం

నెల్లిమర్ల, జనవరి 10, ప్రభాతవార్త

యువజన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయనగరంలో యువజన సర్వీసుల శాఖ, చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదరరావు చేతుల మీదుగా నెల్లిమర్ల మండలం మొయిద గ్రామానికి చెందిన ధవళ లక్ష్మణరావుకు శనివారం ఘనంగా సత్కారం జరిగింది. ఎస్.పి దామోదర్ మాట్లాడుతూ, యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ, సేవాభావం, నైతిక విలువలతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు సరైన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. రవాణా శాఖ అధికారి మణికుమార్, భరత్ కుమార్, యువజన సర్వీసుల శాఖ అధికారి వి. విశ్వేశ్వరరావు, చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. రాము, ఇతర ప్రముఖులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు



బొబ్బిలి, జనవరి 10, ప్రభాతవార్త

శ్రీచైతన్య పాఠశాల నందు సాంప్రదాయ వేషధారణలో విదార్ధిని, విద్యార్థులు ఉపద్యాయ సిబ్బందితో ఎంతో వైభవంగా నిర్వహించారు. రంగు, రంగుల ముగ్గులలో హరిదాసు గానాల ప్రాముఖ్యత వివరణతో భోగి మంట దృశ్యం అందరి అకుట్టుకుంది. ప్రిన్సిపాల్, వైసు ప్రిన్సిపాల్ గోనా చందుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల ఉదారత... అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం



గజపతినగరం, జనవరి 10, (ప్రభాతవార్త)

మండలంలోని ఉపాధ్యాయులు తమ ఉదార స్వభావాన్ని మరో మారు చాటుకున్నారు. ఇటీవలే జామి మండలంలోని హైస్కూల్లో చదువుకుంటున్న అనాధ పిల్లలకు 20వేల రూపాయలు సాయం చేసిన మండల ఉపాధ్యాయులు, శుక్రవారం పురిటిపెంట న్యూకాలనీలో గల ఇద్దరు అనాధ విద్యార్థులకు నగదు, బట్టల రూపేన 13 వేల రూపాయలు సహాయం చేశారు. తాము సేకరించిన 13వేల రూపాయల్లో 3000 రూపాయలు విలువచేసే బట్టలు అందజేయగా, జి.యోగేంద్ర అనే విద్యార్థికి ఏడువేల రూపాయలు, టీ. మానసకు రూ. 3వేలు ఆర్థిక సహాయం కూడా చేశారు. ఈ దుస్తులు, నగదును మండల విద్యాశాఖ అధికారిని ఎస్.విమలమ్మ చేతుల మీదుగా అనాధ పిల్లలకు అందజేశారు. ఉపాధ్యాయుల ఉదారతను ఎంఈఓ ఎస్. విమలమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## వైకాపా విస్మరించింది.. కూటమి పూర్తి చేసింది.. ఎమ్మెల్యే కళా వెంకట్రావు, ఎంపీ కలిసేట్టి

చీపురుపల్లి, జనవరి 10, ప్రభాతవార్త



వైకాపా పాలనలో చీపురుపల్లి రైల్వే వంతెన నిర్మాణం పనులు ప్రారంభం అయినప్పటికీ ఆ పాలకులు నిర్లక్ష్యం చేసి ఏడు సంవత్సరాలపాటు ప్రజలను కష్టాలకు గురిచేసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 18 నెలల్లో నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో వంతెన రాకపోకలను ప్రారంభించి ప్రజల కష్టాలను తీర్చమని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు, పార్లమెంటు సభ్యులు కలిసేట్టి అప్పలనాయుడు లు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లిలో రైల్వే వంతెన ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం చీపురుపల్లి మీదుగా పాలకొండ విశాఖపట్నం ప్రాంతాలతో పాటు ఒరిస్సా రాష్ట్రాలకు సైతం రాకపోకలు సాగించిన ఆర్టీసీ బస్సులను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం సతశాతం హామీలను పూర్తి చేసిందన్నారు. గతంలో రైల్వే బ్రిడ్జి నిర్మాణం పైన స్థానికులు పడుతున్న ఇబ్బందులను సైతం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలో కూడా పెట్టామన్నారు. పలుమార్లు రైల్వే బ్రిడ్జి పూర్తి కాకపోవడం వలన అంతర్రాష్ట్ర రవాణాలు నిలిచిపోవడంతో పాటు ఆర్టీసీ ఆదాయానికి కూడా గండి పడిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులు ఉద్యోగులు ప్రయాణికులు వ్యాపారస్తులు కూడా బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడం వలన ఎన్నో ఇబ్బందులు పడ్డారని నేటితో అవి తొలగాయని ఈ సందర్భంగా వారు వివరించారు. వైకాపా నాయకులు వ్యక్తిగత స్వార్థంతో పనిచేస్తున్నారని వారు విమర్శించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి పాలకులు ప్రజా సంక్షేమం కోసం కృషి జరుగుతున్నారని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, ముల్లు రమణ, జనసేన నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, చీపురుపల్లి గరివిడి మేరకు ముదుదాం గొర్ల మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు చీపురుపల్లి డి.ఎస్.పి రాఘవులు సారాధ్యంలో సర్కిల్ పరిధి పోలీసు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న 8 మంది అరెస్ట్ వారిపై కేసు నమోదు - సిఐ కె నారాయణ రావు

రామభద్రపురం, జనవరి 10, ప్రభాతవార్త



రామభద్రపురం మండలం పరిధిలో గల చెకపోస్ట్ నిన్నను అనగా 9-1-2026 ఎస్ఐ వెలమల ప్రసాద్ రావు వలపన్ని ముద్దాయిలను పట్టుకున్నట్లు చెప్పిరి 8 మంది ముద్దాయిలు అనగా 1.చీపురుపల్లి కనకరాజు ఊర్ఫ్ ప్రేమకుమార్ 2.సాకేటి రామాసోన్ కుమార్ 3.పాలవలస శివ 4.బత్తిన నితీష్ కుమార్ 5.సూరపాటి సాయికుమార్ 6.గాడి ప్రదీప్ కుమార్ 7.మేడిశెట్టి మణి ఊర్ఫ్ మణికంఠ 8.పెదపోలి అజయ్ కుమార్, 8 మంది ముద్దాయిలు మూడు మోటార్ సైకిల్ పై 15 కేజీల 760 గ్రాములు గంజాయి అక్రమముగా పట్టుకొని తరలిస్తుండగా పట్టుకున్నారు, 8 ఖుఅంఅమంది 1.రాజాం 2చీపురుపల్లి 3.వంగర 4.సాలూరు 5.పార్వతీపురం ప్రాంతం వాస్తవ్యులు వీరి యొద్దనుంచి పైన తెలిపిన గంజాయి, మూడు మోటార్ సైకిల్ పట్టుకొని సి కె నారాయణ రావు ముద్దాయిలను అరెస్ట్ చేసి బొబ్బిలి కోర్టుకు తరలించారు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## రైతుబజార్ దగ్గర తోటకూర గొంగూర కరేపాకు ...!

సాలూరు జనవరి 10 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**



సాలూరు పట్టణ ప్రజలు ఫ్రెష్ కూరగాయలు కోసం బోసుబొమ్మ జంక్షన్ జాతీయ రహదారిపై తట్టలు బుట్టలలో అమ్మేవారి దగ్గరకు వెళ్లేవారు. దీంతో అక్కడ ట్రాఫిక్ చాలా దారుణంగా ఉండేది. ఈ సమస్య గుర్తించి ఆ మధ్య వార్త దినపత్రికలో జాతీయ "రహదారిపై తోటకూర గోంగూర కరేపాకు"అనే వార్త కధనానికి మున్సిపల్ ఆరోగ్యశాఖ విభాగం అధికారులు లేటుగా స్పందించారు. అందులో భాగంగా శనివారం జాతీయ రహదారిపై కూరగాయల అమ్మే రైతులు వ్యాపారులను దండిగాం రోడ్డులో ఉన్న రైతుబజర్ ముందు అమ్మే విధంగా చర్యలు చేపట్టారు. దీనిపై ఇన్స్పెక్టర్ బాలకృష్ణ స్పందిస్తూ రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్లో ట్రాఫిక్ జామ్ మరింత దారుణంగా ఉంటుందని ముందుచూపుతో రైతు మార్కెట్ ముందు కూరగాయలు అమ్మే విధంగా ఏర్పాటు చేసామని క్లారిటీ ఇచ్చారు. అలాగే రైతు బజార్లో షాపులు ఉన్న కారణంగా ఇక్కడే రైతులు అలాగే కూరగాయలు అమ్మే దుకాణదారులు ఇక్కడే వ్యాపారం చేసుకోవాలని టౌన్లో టాక్. మున్సి పల్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయాల్లో పూజలు నిర్వహించిన బిజేపి నాయకులు



శృంగవరపుకోట, జనవరి10, ప్రభాతవార్త

స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు శనివారం ఎస్.కోట శివాలయంలో బీజేపీ పార్టీ నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యి సంవత్సరాల క్రితం గుజరాత్ రాష్ట్రంలో ఉన్న సోమ నాథ్ జ్యోతిర్లింగం ఆలయాన్ని అప్పట్లో మహమ్మదీయులు కూల్చివేశారు. 1951లో సర్దార్ వల్లబాయ్ పటేల్ అప్పట్లో ఉన్న రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి మళ్లి సోమనాథ్ ఆలయాన్ని నిర్మించాలని కోరారు. ఈచరిత్రను ప్రజలకు తెలియజేసేందుకు ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు శివాలయాల్లో బిజేపి పార్టీ నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్.కోట బిజేపి పార్టీ అధ్యక్షుడు మరిసా శ్రీను,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఎల్.లోకాబి రామకోటి,బిజేపి పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ ఆర్కే ప్రసాద్,డాక్టర్ శ్రీను,డి.నాయుడు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డులో భద్రత మాసోత్సవాల ప్రోగ్రాం : ఎంవిఐ ప్రసాద్



సాలూరు జనవరి 10 ప్రభాతవార్త

సాలూరు పట్టణ బైపాస్ రోడ్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జేవిఎస్ఎస్ఎస్ ప్రసాద్ ఆటో డ్రైవర్లకు వాహనదారులకు అవగాహన కల్పించారు. శనివారం ఈ ప్రోగ్రాంలో రోడ్డు భద్రతకు సంబంధించి జాగ్రత్తలు అలాగే పలు సూచనలు చేశారు. అంతేకాకుండా వారితో చట్ట వ్యతిరేక పనులు ఏ సందర్భంలో కూడా చేయమని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అధిక లోడ్ సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం డేంజర్ అని క్లారిటీ ఇచ్చారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆర్టీవో సిబ్బంది ఆటో డ్రైవర్లు, వాహనదారులు పాల్గొన్నారు.

## అడపా కుటుంబాన్ని పరమర్శించిన జెడ్పి చైర్మన్ మజ్జి



గరివిడి జనవరి,10 ప్రభాతవార్త

మండలంలోని కోడూరు టీడీపీ నాయకుడు అడపా సూర్య నారాయణ మృతికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సంతాపం వ్యక్తం చేశారు. కోడూరులోగల అడపా సూర్య నారాయణ ఇంటికి వెళ్లిన ఆయన మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన కుటుంబానికి పరామర్శించి తన సానుభూతి తెలిపారు. టిడిపి నేత సూర్యనారాయణ మృతి చెందడం విచారకరమన్నారు. మృతిని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు, వలిరెడ్డి లక్ష్మణరావు ,గేదెల ఆదినారాయణ, గేదెల శంకర రావు తదితరులు ఉన్నారు.

## రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

పార్వతిపురం, డిసెంబర్10, ప్రభాతవార్త



మండలం చలంవలస గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజముద్రలతో సర్వహక్కులతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను అన్నదాతలకు అందిస్తోందని వెల్లడించారు. ఈ పుస్తకంలో రెండు స్కానర్లు ఉంటాయని వాటిలో ఒకటి కుటుంబ వివరాలను రెండోది భూమి వివరాలు పూర్తిగా నమోదయి ఉంటాయని తెలిపారు. మరోవైపు మాజీ ముఖ్యమంత్రి జగన్ హయాంలో జరిగిన అరాచకాలను ఎండగట్టారు. జగన్ వీధిలోకి రావాలంటే శవాలు లేవాలని, చంద్రబాబు వస్తే జనం కావాలని అన్నారు. సొంత పార్టీ కార్యకర్తలను సైతం అంతమొందించే నీచ సంస్కృతి జగన్ దని అని మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని సంకల్పంతో చంద్రబాబు ప్రభుత్వం అటు సంక్షేమాన్ని ఇటు అభివృద్ధిని సమపాళ్లల్లో అందిస్తోందని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకున్న రైతులు ప్రభుత్వ విధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి, అధికారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివాలయంలో "సోమనాథ స్వాభిమాన్ పర్వ్..

గజపతినగరం, జనవరి 10, ప్రభాతవార్త



స్థానిక శివాలయంలో శనివారం సోమనాథ స్వాభిమాన్ పర్వ్ కార్యక్రమం బిజెపి ఆధ్వర్యంలో ఘనముగా చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మేటికోటి భాస్కరరావు మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలోనీ సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయాన్ని వెయ్యి సంవత్సరాల క్రితం మహమ్మదీయులు మన దేశంపై దండయాత్ర చేసిన సమయంలో ధ్వంసం చేశారని, ఆ తర్వాత గుజరాతి ప్రజలు పున్నర్నిర్మించడం, ఇలా స్వాతంత్ర్యం వచ్చే ముందు వరకు ధ్వంసము చేయడం జరుగుతూ ఉండేదని వివరించారు. 1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్యోతిర్లింగాలయాన్ని పునర్ నిర్మిద్దామని ఆలోచన చేయగా, అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ వ్యతిరేకించారన్నారు. దీంతో పట్టువదలని సర్దార్ వల్లభాయ్ పటేల్ అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా 1951 సంవత్సరంలో స్వామినాథ జ్యోతిర్లింగా ఆలయాన్ని పునర్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ చరిత్రను దేశ ప్రజలకు తెలియజేయాలనే సంకల్పంతో ప్రధాని మోడీ ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా తలపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు దొగ్గ దేవుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు, మండల ప్రధాన కార్యదర్శి కావుపాటి తౌడు, తవిటి నాయుడు,మాజీ సర్పంచ్, గురుస్వామి కందుల చిన్నయ్య స్వామి, శంకర్ శాస్త్రి, భువనేశ్వర్ శర్మ, వేద పండితులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభించిన మండల టిడిపి అధ్యక్షులు యుగంధర్

పాచిపెంట జనవరి 10 ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని మండ లంలో పాంచాలి జడ్పీహెచ్ హైస్కూల్ ఆవరణలో శనివారం కబడ్డీ పోటీలను మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్ ప్రారంభించారు. కబడ్డీ పోటీలకు మండలంలో గల మోసూరు, పాంచాలి, మాతమూరు బొబ్బిలిగ్రామాల్లో నుండి పలువురు క్రీడాకారులు కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాచిపంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎల్ అర్జున్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని పురస్కరించుకొని పల్లెల్లో పోటీలు నిర్వహించడం ఆహ్లాదకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ ఆటలు పోటీలు జిల్లా స్పోర్ట్స్ అధికారి పర్యవేక్షణలో నిర్వహించారు.

## పార్టీనీ తిరుగలేని స్థితిలో నిలిపేందుకు ప్రతీ కార్యకర్త కష్టపడాలి : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

బలిజిపేట, జనవరి 10, ప్రభాతవార్త

వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శనివారం వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ సమావేశం పార్టీ బలో పేతం పతిష్టతను వార్డు స్థాయి నుంచి ప్రతి ఒక్కరూ సైనికుల పనిచేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయంలో ముఖ్య మండలంలో ముఖ్య నాయకులతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈఆర్ పాటలు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామస్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది వారికి ప్రతి గ్రామంలో పంపే మంది సభ్యులను ఎంపిక చేసి వారందరూ పార్టీ మరల వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే వరకు నిద్రపోకూడదని పిలుపు ఇచ్చారు. పార్టీ నిర్మాణంలో గ్రామ వార్డు కమిటీలు ముఖ్య భూమిక పోషిస్తాయి కనుక వాటి ఏర్పాటులో పార్టీకి నిబద్ధులైన కార్యకర్తలనే నియమించాలని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బలగ శ్రీరాములు నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పోల సత్యనారాయణ, తప్పెట ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, జడ్పిటిసి అలజంగి రవికుమార్ ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, జిల్లా మేధావి వర్గం అధ్యక్షులు పారాన శ్రీరామచంద్ర నాయుడు, మాజీ దాసరి కార్పొరేషన్ చైర్మన్ రంగుముద్రి రమాదేవి, మాజీ జెడ్పిటిసి పాలూరి నారాయణరావు, జిల్లా పార్టీ కార్యదర్శులు, నియోజకవర్గ, మండల అనుబంద విభాగాల అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, గ్రామపంచాయతీ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ ప్రతినిధులు, సీనియర్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

## నరసింహస్వామి భవనం ప్రారంభోత్సవం

కొత్తవలస, జనవరి 10, ప్రభాతవార్త

మండలంలోని చింతలపాలెం గ్రామంలో శ్రీ వరాహ నరసింహ స్వామి వారి భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రత్యేక అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.. మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం అవసరమైన అన్ని సదుపాయాలు చేకూర్చడానికి తమ ప్రయత్నాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, భక్తి భావంతో కూడిన ఇటువంటి సాముదాయిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతను బలపరుస్తాయని వ్యాఖ్యానించారు. గ్రామ అభివృద్ధికి అహిర్నశలు శ్రమిస్తున్న సర్పంచ్ నవీన్ ని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామ సర్పంచ్ భవన నిర్మాణం కోసం స్వంత నిధులను కేటాయించడం గమనార్హం. ఈ విధమైన సేవాబృందం కార్యకర్తలు ప్రజలకు అందించే నిజమైన అభివృద్ధిని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్, వెంకటరమణ యల్లపు సూరిబాబు, కనకాల శివ,బొబ్బిలి అప్పారావు, గొంప దుర్గా ఉమేష్,బంగారు రమేష్,లెంక శ్రీను, పిల్లా అప్పలరాజు,విరోతు శివాజీ, ప్రజలు, పాల్గొన్నారు.

## రామభద్రపురంలో నూతన ఆయుష్ భవనానికి శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే బేబీనాయన

రామభద్రపురం, జనవరి 10, ప్రభాతవార్త

రేపు అనగా ఆదివారం 11న ఉదయం 9లకు బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండల హెడ్ క్వార్టర్లో ఉన్న పిహెచ్సి యందు నూతన ఆయుష్ భవన నిర్మాణానికి శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) శంఖుస్థాపన చేయనున్నారు. కావున, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనవలసినదిగా కోరుతున్నాము.

## వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.. మూడు జిల్లాల ప్రజలు విజ్ఞప్తి

వేపాడ, జనవరి 10, ప్రభాతవార్త



రైవాడ ఓపెన్ కాలువపై కృష్ణారాయుడుపేట గ్రామం వద్ద నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మూడు జిల్లాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి జిల్లాలకు సంబంధించిన అతి ప్రధానమైన విశాఖ - దేవరాపల్లి ఆర్ అండ్ బి రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అటువంటి ఈ రహదారిలో వేపాడ మండలం కృష్ణారాయుడుపేట గ్రామం వద్ద దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. దీంతో ఆర్టీసీ అధికారులు రహదారిని పరిశీలించి ఆరు నెలల నుండి రాకపోకలను నిలిపివేయడంతో ఈ మూడు జిల్లాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ అనేక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల కృషి ఫలితంగా నవంబర్ 25న విశాఖ మేయర్ చేతుల మీదుగా వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే. అప్పట్లో ఈ వంతెన నెల రోజుల్లో పూర్తి అయిపోతుందని ప్రకటనలు గుప్పించారే తప్ప పనులు మాత్రం రెండో నెల గడుస్తున్నా పూర్తి కాలేదని, ఈ విధంగా పనులు జరిగితే మరో రెండు నెలలు పట్టే అవకాశం ఉందని ఈ ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సంక్రాంతి నుండి మార్చి నెలాఖరు వరకు ఈ మూడు జిల్లాల్లో ప్రతిరోజు తీర్థ మహోత్సవాలు, జాతరలు జరగనున్న నేపథ్యంలో వాహనాలు, ప్రజలు రాకపోకలతో ఈ ప్రాంతం రద్దీగా మారుతుంది. అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, జాతరలకు ముందుగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మూడు జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజా దర్బార్ :ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట, జనవరి 10, ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ నిర్వహిం చడం జరుగుతుందని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు శనివారం లక్కవరపుకోట మం డల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎమ్మెల్యేకీ ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని ప్రజలు 149కి పైగా అర్జీలు ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా ఉండడానికి ఇళ్ల స్థలాలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు, రెవెన్యూ సమ స్యలు, సీసీ రోడ్లు డ్రైనేజ్ వంటి సమస్యలు ఎన్నో నా దృష్టికి రావడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ఇచ్చిన 150 అర్జీలకు సంబంధించిన అధికారులతో అక్కడే మాట్లాడి సమస్యలన్నీ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎస్.కోట నియోజకవర్గంలో ఏ సమస్యలు లేకుండా ప్రతి ఒక సమస్యను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం కష్టపడుతుంటే, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వైసీపీకి మళ్లీ నిన్న జగన్మోహన్ రెడ్డి రాజధాని గురించి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు అని, మీ వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి మాత్రం రారు కానీ మేము ఇచ్చే జీతాలు మాత్రం మీకు కావాలి, మీరు ఇలానే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. వైసిపి నాయకులకు నేను ఒకటే చెబుతున్నా ఏదైనా ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని అనవసరమైన డైవర్షన్ పాలిటిక్స్ తీసుకొని వచ్చి మా టైమ్ని వృధా చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల కార్యదర్శి పొట్నూరు అప్పలరాజు, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్, అనకాపల్లి చెల్లయ్య, పెదగాడ రాజు, జామి తెలుగు యువత అధ్యక్షులు రాయవరపు శంకర్, కొట్టాన విజయ్ కుమార్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీకేపర్తి గ్రామంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

విజయనగరం, జనవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి



మంత్రి కొండపల్లి శ్రీనివాస్ శనివారం గంట్యాడ మండలం డీకేపర్తి గ్రామాన్ని సందర్శిం చారు. జలజీవన్ మిషన్ కార్యక్రమం ద్వారా రూ. 11 లక్షల 20 వేల వ్యయంతో చేపట్టిన త్రాగునీటి పథకం, ఇంటిం టి కొళాయిలు ప్రారంభిం చారు. మండల అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రి ప్రజల సంక్షేమం దిశగా పలు కార్యక్రమాలను చేపట్టారు. ఇందులో భాగంగా మంత్రి సొంత నిధులతో 600 దుప్పట్లు, సౌత్ ఏషియా ఎల్పీజీ సంస్థ సిఎస్ఆర్ నిధులతో 800 సోలార్ లాంతరులను పంపిణీ చేశారు. డిఆర్డిఏ వెలుగు గ్రామ సంఘం ద్వారా 46 మంది స్వయం సహాయక మహిళలకు రూ. 23 లక్షల విలువైన వడ్డీ లేని ఉన్నతి రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

## యువతే దేశానికి వెన్నెముక.. డి.ఎస్.పి భవ్యరెడ్డి

గజపతినగరం, జనవరి 10, ప్రభాతవార్త

యువతే దేశానికి వెన్నెముక అని బొబ్బిలి డిఎస్పి జి.భవ్య రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మరుపల్లి బాలాజీ పాలిటెక్నికల్ కళాశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు డీఎస్పీ జి.భవ్యరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. గంజాయి ఉపయోగించడం వలన కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన జి.ఏ.వి.రమణ, సబ్ ఇన్స్పెక్టర్ కె.కిరణ్ కుమార్ నాయుడు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ అంపైర్‌గా శరత్



కవిటి, జనవరి 10 ప్రభాతవార్త:
కవిటి గ్రామానికి చెందిన తుంగాన శరత్ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు అంపైర్‌గా ఎంపికయ్యారు. ఈ నెల 13 నుంచి 18 వరకు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే పోటీలలో ఆయన అంపైర్‌గా విధులు నిర్వహించనున్నారు. ఉషోదయ యువజన సంఘం సభ్యుడిగా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలందిస్తున్న తుంగాన శరత్ ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. ఆయన ఎంపికకు సంబంధించి రాష్ట్ర, జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్‌ల నుంచి అధికారిక ఉత్తర్వులు అందినట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది తమరాల జయరాం తెలిపారు. దేశ రాజధానిలో జరిగే అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు కవిటి యువకుడు అంపైర్‌గా ఎంపిక కావడం ఉద్దాన ప్రాంతానికి గర్వకారణం అని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోళ్ళ రాజేష్, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మాజీ జడ్పీటీసీ బెందాళం రమేష్, ఉషోదయ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ఆకులతంపర గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ర్యాలీ



కొత్తూరు, జనవరి 10 ప్రభాతవార్త :
మండల పరిధిలోని ఆకులతంపర గ్రామంలో జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్ పూజారి సత్య నారాయణ ఆదేశాల మేరకు నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ కొత్త గ్రామాల్లో ఎంటి సూర్య నారాయణ, స్థానిక సర్పంచ్ నాగల్ల అప్పన్నల ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ (కెపీపీ)లో భాగంగా ప్రకృతి వ్యవసాయ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయ నినాదాలతో ర్యాలీలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం రసాయన ఎరువులు, పురుగు మందుల అధిక వాడకం వల్ల భూమి సారం పోగొట్టుకుంది. జబ్బులు పెరిగి దిగుబడులు తగ్గాయి. వాతావరణ మార్పులకు రసాయనాలు, పంట అవశేషాలు కాల్చడమే ప్రధాన కారణమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంతో ఈ సమస్యలను అరికట్టవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆర్‌డిఎస్ వేరుశనగలో అంతరపంటల ఫీల్డ్‌కు వెళ్లి, అంతరపంటల వాడకంతో కలిగే లాభాలు, ద్రవ జీవామృతం తయారీ విధానంపై డెమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగల్ల అప్పన్న, ఎంటి సూర్యనారాయణ, యూనిట్ ఇన్‌చార్జి చిన్నమ్మి, సీనియర్ ట్రైనీ ఐసీఆర్‌పీలు ముఖలింగం, శ్రీను, బాల, సంతోష్, రూప తదితరులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## సహస్ర సంకల్ప యాత్రకు మద్దతు తెలపాలి

### - బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:
జనవరి 11న ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టే సహస్ర సంకల్ప యాత్రకు అందరూ మద్దతు తెలపాలని పాతపట్నం మండలం పెద్దలక్ష్మీపురం సర్పంచ్ ప్రతినిధి, బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నెపు ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ 2026లో భాగంగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం రావివలస ఎండల మల్లిఖార్జున స్వామి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార జపాన్ని ఉమామహేశ్వరరావు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయంపై 1025 జనవరిలో గజినీ మహమ్మద్ దాడి చేసి 2026 జనవరి నాటికి వెయ్యేళ్ళు పూర్తి అయ్యిందని, అలాగే 1951లో డా. బాబూ రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్ల (అమృతోత్సవం) పూర్తవుతుందన్నారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో సహస్ర సంకల్ప యాత్రను ప్రారంభిస్తున్నారని ఆయన తెలియజేశారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని, హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని మరియు సోమనాథ్ ఆలయ చరిత్రను వాట్సాప్ గ్రూపులతో పాటు ప్రజలందరికీ తెలియజేయాలని ఉమామహేశ్వరరావు కోరారు.

## సంక్రాంతి సంబరాల్లో సాంప్రదాయ దుస్తులతో వైద్యులు



సీతంపేట, జనవరి 10 ప్రభాతవార్త
సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సాంప్రదాయ దుస్తులను వైద్యులు, సిబ్బంది ధరించి తెలుగు సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా జరుపుకున్నారు. మొదటి రోజు పిండి వంటలను వారి ఇంటి వద్ద వండి వాటి రుచులను అందరికీ పంచి వారిలో ఎవరు బాగా వండారు అనేది న్యాయ నిర్ణేతలు ధ్రువీకరించి బాగా వండిన వారికి ఉత్సాహపరిచారు. రెండో రోజు సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి అందరినీ ఉత్సాహ పరిచారు. ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావుతో పాటు మిగిలిన వైద్యులు తెల్లపంచి, తలపాగా, షర్టు ధరించి తెలుగు సాంప్రదాయాన్ని తెలియజేశారు. మహిళా వైద్యులు సిబ్బంది స్వచ్ఛమైన తెలుగు వస్త్రాలు ధరించి హిందూ సాంప్రదాయాన్ని కట్టిపడే విధంగా దుస్తుల్లో అలంకరించారు. నిత్యం విధుల్లో బిజీ బిజీగా ఉన్న వీరంతా రెండు రోజులు సంక్రాంతి పండగను ఘనంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వీరు స్పష్టం చేశారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా... జాగ్రత్తలు పాటించండి : ఎస్సై షణ్ముఖరావు



వీరఘట్టం, జనవరి 10 ప్రభాతవార్త
సంక్రాంతికి ఊరు వెళ్తున్నారా... అయితే తప్పనిసరిగా ఈ జాగ్రత్తలు పాటించాలని స్థానిక ఎస్సై షణ్ముఖరావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విలువైన ఆభరణాలను ఇంట్లో పెట్టొద్దని, నగదు, బంగారం వంటివి బ్యాంకు లాకర్‌లో పెట్టడం ఉత్తమమని ఆయన అన్నారు. అలాగే సిసి కెమెరాల పనితీరును ఊరెళ్లే ముందు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారాన్ని ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా సెంట్రల్ లాకింగ్ సిస్టమ్‌ను ఉపయోగించుకోవాలని, యాప్ ద్వారా తరచూ సీసీటీవీ ఫుటేజులను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఊరు వెళ్లే ముందు చుట్టుపక్కల వారిని నిఘా పెట్టాలని మరీ చెప్పి వెళ్లాలని ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు.

## బంధువుల ఇంటికి వెళితే సమాచారం ఇవ్వాలి



కోటబొమ్మాళి, జనవరి 10 (ప్రభాతవార్త)
ఇంటికి తాళాలు వేసి సంక్రాంతి పండగకు బంధువుల ఇంటికి వెళితే పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ తెలిపారు. ఆయన శనివారం మండల కేంద్రంలో పలు వాహనాలను అనుమతి పత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టపరమైన నియమ నిబంధనలు వాహనదారులు పాటించాలని ఆయన కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పని సరిగా హెల్మెట్ వినియోగించాలని ఆయన సూచించారు. గ్రామాల్లో సైతం శాంతి భద్రతలు విఘాతం కల్పించకుండా స్నేహ పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు. సంక్రాంతి పండగకు బంధువులు ఇళ్లకు తాళం వేసి విలువైన వస్తువులు ఉంటే తీసుకు వెళ్లాలని ఆయన తెలిపారు.

## మెగా బ్లడ్ క్యాంప్ మరియు వైద్య శిబిరం



మెళియాపుట్టి, జనవరి 10 ప్రభాతవార్త
మండలంలోని మర్రిపాడు సి పంచాయతీ జలకలింగపు రం గ్రామం జనసేన నాయకుడు పార్టీ ఆదేశాల మేరకు దుక్క బాలరాజు ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ మరియు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా జెమ్స్ వారి సహకారంతో శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కొరికాన రవికుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా జలక లింగపురంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉచిత వైద్య శిబిరంలో 260 ఓ పి, 56 మందితో బ్లడ్ డొనేషన్ క్యాంప్, కంటి శిబిరం, బీపీ, షుగర్ మొదలగునవి వైద్య సిబ్బంది ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం, మెడిసిన్స్, అధిక మొత్తంలో ప్రజలకు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన చేసిన అనేక సేవలు గురించి వివరిస్తూ ముగించారు. కూటమి నాయకులు, జనసేన పార్టీ నాయకులు వసుంధర సర్పంచ్ సలాన అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ చింతల ప్రశాంత్, సవర రామమూర్తి, లక్ష్మీపురం కిరణ్ కుమార్, టీడీపీ సీనియర్ నాయకులు ఊర్లన వసంత్ కుమార్,బిజెపి నాయకులు సలాన రాఘవరావు, నక్క వెంకటరావు, రాణా జనార్ధనరావు, పత్రి మణికంఠ, కొల్లి వాసు, సవాలాపురం చంటి, నల్లకాంతం చిన్నికృష్ణ, గొర్లె అనురాధ, లక్ష్మి, దొర విజయ్ కుమార్, పిట్ట హరికృష్ణ, పిట్ట చంద్రశేఖర్, మధుసూధన రావు, మణిక శ్రీను,కొంచాడ శంకరరావు, రవ్వల దుర్యోధన, గొర్ల శ్రీను, కొత్తపల్లి యుగంధర్, రట్టి పాల్గుణరావు, రవ్వల రామకృష్ణ, వంజంగి రమేష్, గేదెల తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.



**కంచిలి మండలం డీజీ పురంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సోమనాద్ నాయక్ (70)మరణం సందర్బంగా శనివారం తెలుగుదేశం పార్టీ కంచిలి మండలం నాయకులు వెళ్లి పరామర్శించడం జరిగింది. ప్రభాతవార్త-కంచిలి**

## గ్రామ యువత ఆధ్వర్యంలో శ్రమదానం



కవిటి, జనవరి 10 ప్రభాతవార్త:
ఇద్దివానిపాలెం గ్రామ యువత ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం జరిగింది. యువకులు గ్రామంలో ఉన్న ప్రధాన ప్రదేశాల్లో పరిశుభ్రం చేశారు. ఇటీవల కాలంలో గ్రామంలో ప్రజలు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ముఖ్యంగా డయేరియా బారిన పడడంతో యువత గ్రామంలో ఉన్న పెద్దలు సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ ఉప్పాడ రామారావు, వారధి పురుషోత్తం, యుగంధర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజ్యోతిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త
స్థానిక అమరజ్యోతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు మిన్నంటాయి. వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలో సంక్రాంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. తెలుగువారి పెద్ద పండుగ విశిష్టతను చాటిచెబుతూ పాఠశాల ప్రాంగణమంతా పల్లె వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ మాట్లాడుతూ ఆధునిక పోకడల్లో పడి విద్యార్థులు మన మూలాలను మర్చిపోకూడదని, సంక్రాంతి పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు. భోగి మంటలు, ముగ్గుల సందడి, హరిదాసు కీర్తనల వెనుక ఉన్న అంతరార్థాన్ని విద్యార్థులకు వివరించారు. మన వారసత్వాన్ని గౌరవించి, పండుగలను ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ వేడుకల్లో అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని సందడి చేశారు. విద్యార్థుల రంగురంగుల ముగ్గులు, ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పండుగ శోభను రెట్టింపు చేశాయి. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం పదిలం



వీరఘట్టం, జనవరి 10 ప్రభాతవార్త :
ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని, దీనిని అందరూ అలవర్చుకోవాలని మండల యాంకర్ ఎం.సింహాచలం అన్నారు. మండలంలోని తూడి గ్రామంలో ఎన్ఎంఎన్ఎఫ్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక-2026 గ్రామ సభను ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. దీనిలో భాగంగా పిఎండిఎస్ వేయటం వల్ల భూమికి కలిగే లాభాలు మరియు ఆ పండిన పంటల మనం తినడం వల్ల మనకు ఎంత ఆరోగ్యంగా ఉంటుందో ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం విశిష్టత గురించి భూమి ఆరోగ్యం ప్రకృతి వ్యవసాయంతోనే ముడిపడి ఉందని, ప్రకృతి వ్యవసాయం ఏ రకంగా చెయ్యాలి అనే విషయాలను ఆయన వివరించారు. విత్తన శుద్ధి కోసం బీజామృతం రైతుల సమక్షంలో తయారు చేశారు. దీనికి రైతులందరూ స్పందించి ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయం చేస్తామని ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు రౌతు నవీన్ కుమార్, ఎఫ్ ఎం టి గౌరినాయుడు, టిఐసిఆర్ పి సత్యవతి, స్వాతి, ప్రసాద్, రాజేశ్వరి, పాల్గొన్నారు. గ్రామ సభ అనంతరం ర్యాలీని నిర్వహించారు.

## పొల్లలో తెలుగుదనం ఉట్టిపడేలా ఘనంగా సంక్రాంతి సంబరాలు



సీతంపేట, జనవరి 10 ప్రభాతవార్త
పొల్ల గ్రామంలో ఆంధ్ర వానవాసి కళ్యాణ్ ఆశ్రమం మన్య ప్రగతి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు భోగి మంటలు 350 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 7 వేల రూపాయలు, రెండో బహుమతి రూ.5,000, మూడో బహుమతి 3,000 రూపాయలను విజేతలకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యేంద్ర సింగ్ అఖిల భారత వనవాసి కళ్యాణ్ ఆశ్రమ అధ్యక్షులు డా.గేదెల రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, మన్య ప్రగతి చైర్మన్ సుజాత ప్రాంత మహిళా సంఘ ప్రముఖ్ మండంగి ప్రకాష్ పొల్ల, మాజీ ఎంపీటీసీ జి.రమణమ్మ, బిజెపి మహిళ కార్యదర్శి రేవల్ల భాస్కరరావు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మహేంద్ర జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:
స్థానిక మహేంద్ర జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు రంగోలి పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ శాసనపురి మధుబాబు భోగి మంటలు వెలిగించి విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ మెట్ట ఆంజనేయులు, అధ్యాపకులు బివి రమణ, రమణ ప్రసాద్, స్వాతి, రవికుమార్, ఉమామహేశ్వరరావు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జాగ్రత్తలు పాటించండి.. సురక్షితంగా ఉండండి

### -ఆటోలో ప్రచారం చేస్తున్న వీరఘట్టం పోలీస్



వీరఘట్టం, జనవరి 10 ప్రభాతవార్త
జాగ్రత్తలు పాటించండి సురక్షితంగా ఉండండి అంటూ గ్రామాల్లో ఎస్సై షణ్ముఖరావు ఆధ్వర్యంలో ఆటోలో ప్రచారం చేయిస్తున్నారు. పోలీస్ శాఖ సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకుంటే ముందస్తు నేర నివారణ చర్యలు చేపట్టవచ్చని ఆయన అన్నారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, ఆడపిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, గ్రామాల కల్లాలకు వెళ్లేటప్పుడు ఒంటిపై బంగారు నగలు వేసుకొని వెళ్లకూడదన్నారు. చుట్టాలు ఇళ్లకు వెళ్లేటప్పుడు ఇంటిపై గట్టిగా నిఘా వేసి వెళ్లాలన్నారు. వీలైనంతవరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా దేవాలయాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు విలువైన వస్తువులను, డబ్బును ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏది ఏమైనా పండగ పూట జాగ్రత్తలు పాటించాలంటూ వారు ప్రజలకు సూచిస్తూ ముమ్మరంగా ప్రచారం చేయిస్తున్నారు.

## పాతపట్నం మోడల్ స్కూల్లో సంక్రాంతి శోభ



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:
స్థానిక ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముందుగా ప్రిన్సిపాల్ రత్నకుమారి, మహిళా ఉపాధ్యాయినిలు కలిసి కొత్త కుండలో పాలు, పాయసం వంటతో ప్రారంభించి, భోగి మంటలను వెలిగించి ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు పాఠశాల మైదానంలో వేసిన రంగవల్లులు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు భోగి మంట చుట్టూ వేసిన సంక్రాంతి నృత్యాలుతో పాఠశాలకు ముందే సంక్రాంతి పండగ శోభ వచ్చింది. ఈ సంబరాలకు పంచెకట్టు, కండువాలుతో వచ్చిన మగ ఉపాధ్యాయులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం ఆసాంతం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసాద రావు, పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ, సంక్రాంతి సెలవులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హోమ్ వర్క్స్ గురించి విద్యార్థులకు తెలియజేశారు.

## సచివాలయ ఉద్యోగులను తీవ్ర ఒత్తిడికి గురి చేయడం తగదు...

### జిల్లా జాయింట్ సెక్రటరీ కె.వి సత్యనారాయణ



ఆమదాలవలస, జనవరి, 10(ప్రభాతవార్త)
సర్వేల పేరుతో పూర్తిస్థాయి సమాచారం, అవగాహన కల్పించకుండానే మరో వైపు బిఎల్ఓ విధులను అప్పగిస్తూ సచివాలయ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం తగదని ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా జాయింట్ సెక్రటరీ, జిడబ్ల్యుఎస్ఈఎఫ్ సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ కూన వెంకట సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది సర్వే పనుల నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో కార్యాలయాల్లో ఖాళీ కుర్చీలు చూపిస్తూ పలు రిపోర్టుల పేరుతో తీవ్ర పని ఒత్తిడి కల్పించడం అన్యాయమన్నారు. ఈ ఒత్తిడి కారణంగా డిసెంబర్ నెలలోనే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15 మంది సచివాలయ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఆందోళన కలిగిస్తోందన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని ఉన్నతాధికారులను కోరారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సచివాలయ ఉద్యోగుల పనితీరును తప్పుబట్టడం సమంజసం కాదని స్పష్టం చేశారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు, స్పెషల్ ఇంక్రిమెంట్లు, కరువు భత్యం, వేతన సవరణ కమిటీ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అలాగే సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించి, ఖాళీగా ఉన్న వివిధ ప్రభుత్వ విభాగాల్లో వారిని భర్తీ చేయాలని ఆయన కోరారు.

# శ్రీకాకుళం వార్త



## ఆంధ్రా ఒడిషా సరిహద్దులో కొనసాగుతున్న ఎక్సైజ్ దాడులు



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:
ఆంధ్రా ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి ఎక్సైజ్ శాఖా ఆధ్వర్యంలో నాటుసారా స్థావరాలపై దాడులను మరింత విస్తృత పరుస్తూ రెండవ రోజు కూడా నిర్వహించారు. శ్రీకాకుళం డిప్యూటీ కమీషనర్ డి.శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్ర రావు, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సిహెచ్ తిరుపతి నాయుడు, ఒడిశా రాష్ట్రం గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, గజపతి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్ సాహు ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు రెండో రోజు శనివారం కూడా ఈ దాడులను ఆంధ్రాలోని టెక్కలి, మెళియాపుట్టి, పలాస మండలాల యొక్క ఏఓబి సరిహద్దు నందు ఉన్న ఒడిశా రాష్ట్ర పరిధిలోని గారబంద పోలీస్ స్టేషన్ పరిధిలోని గొట్టయి, రామచంద్రాపూర్ మరియు కాశీనగర్ పిఎస్ పరిధిలోని శిరడా గ్రామాలపై అసిస్టెంట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సుపెరింటెండెంట్ పి.రామచంద్ర కుమార్ పర్యవేక్షణలో శ్రీకాకుళం జిల్లాలోని కొత్తూరు, టెక్కలి, పలాస, పాతపట్నం మొబైల్ పార్టీ, ఏ.ఈ.ఎస్.టాస్క్‌ఫోర్స్ పలాస, శ్రీకాకుళం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వారు, ఒడిషా రాష్ట్రంలోని గజపతి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్, పర్లాఖిముండి రేంజ్ ఇన్స్పెక్టర్, గజపతి జిల్లా మొబైలు యూనిట్ ఇన్స్పెక్టర్, కాశీనగర్ మరియు పర్లాఖిముండి ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, గారబంద మరియు కాశీనగర్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది మరియు ఒడిషా ఏపిఆర్ ఫోర్స్‌లతో కలిసి సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 14,100 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి, 1070 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకొని కేసులు నమోదు చేయడమైనదని ఒక ప్రకటనలో పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.కృష్ణారావు తెలిపారు. రానున్న పండుగల దృష్ట్యా ఈ దాడులు చేయడమైనదని, మరిన్ని దాడులు జరుపుతామని ఆయన తెలిపారు. అంతేకాకుండా శ్రీకాకుళం జిల్లా ఎక్సైజ్ మొబైల్ పార్టీలు, టాస్క్ ఫోర్స్‌లు, చెక్ పోస్టులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం వారు 24 గంటలు ఏఓబి సరిహద్దులో దాడులు చేస్తున్నాయని అనవసరంగా ఇతర రాష్ట్రాల మద్యం బాటిల్ (ఎన్డిపిఎల్)తో కనుక ఆంధ్రా బోర్డర్‌లో అడుగు పెడితే అరెస్ట్ చేయడమే కాకుండా కేసు నమోదు చేసి వారు ఉపయోగించినటువంటి వాహనమును కూడా స్వాధీన పరుచుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గాడిదపాయలో కూరంగి ముఖలింగం సంతాప సభ



సీతంపేట, జనవరి 10 ప్రభాతవార్త
గిరిజన పోరాటంలో అనేక త్యాగాలు చేశారని గిరిజనులను కూడగట్టి గిరిజన సంఘాల ఏర్పాటు చేసి ప్రభుత్వ విధానాలకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాని సిపిఐ నాయకులు కూరంగి ముఖలింగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తన గ్రామంలో సిపిఎం పార్టీ సంతాప సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. ఆ పోరాటాల ఫలితమే ఈరోజు గిరిజన ప్రాంతంలో భూమితో పాటు అనేకమైన హక్కులు, చట్టాలు గిరిజనులకు వచ్చాయని మళ్లీ ఇప్పుడు పరిపాలన చేస్తున్న పాలకవర్గాలు ఆ హక్కులను, చట్టాలను వెనక్కి తీసి గిరిజనులకి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరావు. మన్య ప్రగతి చైర్మన్ డాక్టర్ గేదెల రవి. కూరంగి జగదీష్ నాయుడు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రైతు సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మ్యాక్స్ నూతన సినీ థియేటర్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, జనవరి 10 ప్రభాతవార్త:
నియోజకవర్గ కేంద్రంలో ఆధునిక సాంకేతికత మరియు వసతులతో అన్ని వర్గాల ప్రజలకు వినోదాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన శ్రీ ఉమా సిని మ్యాక్స్ రెండు స్క్రీన్‌లను స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవింద రావు శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతపట్నం నియోజకవర్గంలో వినోదం, ఉపాధి, వాణిజ్య అభివృద్ధికి ఇటువంటి ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రజలకు కుటుంబ సమేతంగా వినోదం అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలి పారు. ప్రభుత్వం అభివృద్ధి సంకల్పంతో ముందుకు సాగుతుందని, నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధితో పాటు సాంస్కృతిక, వినోద రంగాలకూ సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నూతనంగా రెండు థియేటర్లను నిర్మించి నియోజకవర్గ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతా వరణంలో వినోదాన్ని అందించేందుకు కృషిచేసిన థియేటర్ యాజమాన్యానికి ఎమ్మెల్యే అభినం దించారు. సినిమా థియేటర్ నిర్వాహకులు, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు : జనసేన ఇంచార్జ్ పేడాడ



ఆమదాలవలస, జనవరి 10,ప్రభాతవార్త
క్రీడలతో యువతకు భవిష్యత్తు ఉంటుందని ఆముదాలవలస జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు అన్నారు. మున్సిపాలిటీలోని 17వ వార్డు పూజారి పేటకు చెందిన విక్రమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్ 3 ప్రారంభోత్సవ పోటీల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణం,క్రమశిక్షణ, జట్టు సమిష్టికృషి, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడం మరియు నాయకత్వం, సహకారం మరియు విజయం మరియు వైఫల్యాన్ని నిర్వహించడం వంటి కీలకమైన జీవిత నైపుణ్యాలను బోధించడంలో యువతకు క్రీడల పాత్ర కీలకమని అన్నారు. అనంతరం క్రీడాకారులతో ముచ్చటిస్తూ, ఆటల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని కనబరిచారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిగా రూ.15 వేలను పేడాడ రామ్మోహన్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలకు సైతం సహకరిస్తున్న పేడాడ రామ్మోహన్ కు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సత్య సాయి బాబా సత్యనారాయణ వ్రతం



వంగర, జనవరి 10,ప్రభాతవార్త
మండలంలోని మద్దివలస సత్య సాయి బాబా మందిరం వద్ద సత్యసాయి సత్యనారాయణ వ్రతాలు భక్తిశ్రద్ధలతో భక్తులు శనివారం నిర్వహించారు. సుమారు 300 మంది మహిళలు పాల్గొని విశిష్ట పూజలు చేశారు. అష్టదిక్కులకు అధిపతులైన అష్టదిక్పాలకులను, నవగ్రహాలను తాంబూలాలతో పూజించడం ఈ వ్రతంలోని ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ,పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురంలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల దాడులు -- గంజాయి, మొబైల్ ఫోన్లు స్వాధీనం



శ్రీకాకుళం, జనవరి 10,ప్రభాతవార్త
జిల్లా, ఇచ్ఛాపురం పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై పోలీ సులు కఠిన చర్యలు చేపట్టి, రెండు వేర్వేరు ఘటనల్లో నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇచ్ఛాపురం రూరల్, టౌన్ పోలీస్ స్టేషన్లులో నమోదైన కేసు వివరాలును ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నంనాయుడు శనివారం రూపంలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే, తేదీ 10.01.2025 నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో, ఇచ్ఛాపురం మండలం ఎం.తోటూరు జంక్షన్, రైల్వే క్రాసింగ్ గేటు సమీపంలో గంజాయితో తరలిస్తున్న ముగ్గురు నిందితులను ఇచ్ఛాపురం రూరల్ పోలీసు యస్.ఐ ఆర్.జనార్దనరావు అరెస్టు చేయడం జరిగింది. వారి వద్ద నుండి కేజీ 11.370 గ్రాముల గంజాయితో పాటు మూడు మొబైల్ ఫోన్లును సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ఒక నిందితుడిని ఇచ్ఛాపురం పట్టణ పోలీసు యస్.ఐ యమ్. ముకుందరావు అరెస్టు చేశారు. అతడి వద్ద నుండి కేజీ 2.030 గ్రాముల గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లును సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి నేరాలకు పాల్పడేవారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ గారు హెచ్చరించారు.

